తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
వరంగల్ | ఆదివారం-14-సెప్టెంబర్-2025 | సంపుటి : 3 | సంచిక : 109 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



కృష్ణా జలాల్లో

# 904 టీఎంసీల కోసం ట్రిబ్యునల్‌లో తెలంగాణ సన్నద్ధం


- బ్రిజేష్ ట్రిబ్యునల్‌లో 23–25 విచారణ
- తెలంగాణ వాదనలకు సిద్ధం
- కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల హక్కు సాధించడమే లక్ష్యం
- గత ప్రభుత్వం చేసిన అన్యాయం, 299 టీఎంసీలకే ఒప్పుకున్న కేసీఆర్‌పై విమర్శలు
- ఏపీ అక్రమ నీటి మళ్లింపులపై ఆధారాలతో వాదనలు వినిపించాలని సీఎం ఆదేశం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల నీటిని సాధించడమే లక్ష్యంగా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యాయ నిపుణులు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కృష్ణా జలాలపై ఈ నెల 23, 24, 25 తేదీల్లో బ్రిజేష్ ట్రిబ్యునల్ వద్ద వాదనలు వినిపించాల్సి ఉన్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ ఎస్‌కే వోహ్రా, ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్,

మిగతా 2లో

# కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసింది



- సీఎంను అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు కలుస్తారు
- దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసింది గాంధీ కుటుంబమే
- ప్రధాని మోదీ మోక్షం కోసం కేటీఆర్ రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారు
- హరీష్ రావు, కేటీఆర్‌లకు బీజేపీలో చేరినట్లు నోటీసులు పంపిస్తాం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మాజీ మంత్రి కేటీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీష్ రావు, కేటీఆర్‌లు ప్రధాని మోదీని కలిశారని వ్యాఖ్యనించారు. వాళ్ళు బీజేపీలో చేరినట్లు వాళ్లకు కూడా తాము నోటీసులు పంపిస్తామని పేర్కొన్నారు.

మిగతా 2లో

# డెంటల్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం



- సిద్దిపేట బీడీఎస్ కాలేజీని కొడంగల్‌కు తరలించారంటూ హరీశ్ ఆగ్రహం
- తమ ప్రభుత్వం రాగానే కాలేజీని తిరిగి సిద్దిపేటకు తీసుకొస్తామని వ్యాఖ్య
- యువత డ్రగ్స్, ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసలవుతున్నారని ఆందోళన
- బీఆర్ఎస్ నేత హరీశ్ రావు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

సిద్దిపేటకు మంజూరైన బీడీఎస్ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కాలేజీని మళ్లీ సిద్దిపేటకు తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని వైశ్య భవన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఒక సమాజ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, దానికి ఉపాధ్యాయులే కీలకమని అన్నారు. తాము సిద్దిపేటను ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని గుర్తుచేశారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులపై అత్యంత ప్రభావం చూపేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందని తెలిపారు.

మిగతా 2లో

# యూరియా సరఫరాకు వెబ్‌సైట్ పద్ధతి

**అక్టోబర్ 1 నుంచి కొత్త పద్ధతిలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

యూరియా సరఫరాకు వెబ్‌సైట్ పద్ధతిని తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా నాగర్‌కర్నూల్ జిల్లాలో అమలు చేయనున్నారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా రైతులకు సంబంధించిన సమాచారాన్ని అప్‌లోడ్ చేస్తున్నారు. డీలర్లు ఈ వెబ్‌సైట్ ఆధారంగానే యూరియాను పంపిణీ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు ఈ నిర్ణయాన్ని కీలక తీసుకున్నారు. కొన్నిచోట్ల అవసరం లేకున్నా వ్యాపారులు ఎరువుల్ని నిల్వ చేస్తుండటాన్ని అధికారులు గుర్తించారు.

మిగతా 2లో


# కొండా సురేఖపై కాంగ్రెస్ ఎమ్మెల్యే తీవ్ర వ్యాఖ్యలు

- మంత్రి కొండా సురేఖపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శలు
- భద్రకాళి ఆలయ కమిటీ నియామకాలపై తీవ్ర అభ్యంతరం
- నియోజకవర్గాల్లో మంత్రి చిచ్చు పెడుతున్నారని ఆరోపణ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోమారు బహిర్గతమయ్యాయి. మంత్రి కొండా సురేఖ వ్యవహార శైలిపై సొంత పార్టీకే చెందిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఎవరి పరిధిలో వారు వ్యవహరిస్తే మంచిదని మంత్రి సురేఖకు ఆయన బహిరంగంగా హెచ్చరిక జారీ చేశారు. తన నియోజకవర్గ పరిధిలోని విషయాల్లో మంత్రి కొండా సురేఖ జోక్యం చేసుకోవడంపై నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు

మిగతా 2లో..



## రేషం,పౌరుషం ఉంటే...
# రాజీనామా చెయ్

- కడియం శ్రీహరిపై రాజయ్య ఘాటు వ్యాఖ్యలు
- "రూ.200 కోట్లకు అమ్ముడుపోయినవ్... నీకింకా సిగ్గులేదా?" అంటూ మండిపాటు
- ఇప్పటికీ ఏ పార్టీలో ఉన్నాడో చెప్పలేని స్థితిలో ఉన్నాడని ఆరోపణ
- "నా నోటికాడి బుక్కను లాక్కున్నవ్.. ఇందిర కంచాన్ని గుంజుకున్నవ్" అంటూ విమర్శ
- వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్

7లో



# తెలంగాణలో ఐదు జిల్లాలకు అతి భారీ వర్ష సూచన

- రాష్ట్రంలో కొన్ని జిల్లాలకు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపిన వాతావరణ శాఖ
- 19 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)


తెలంగాణలోని ఐదు జిల్లాల్లో శనివారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో 19 జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నట్లు వెల్లడిరచింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 19 జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది.

మిగతా 7లో



# లక్కీ భాస్కర్‌ను మించిపోయిన స్కామ్

- సేమ్ టూ సేమ్ ఇక్కడ కూడా ఆడిట్‌లోనే అక్రమాల భాగోతం
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మరో బ్యాంకు మోసం బట్టబయలు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ప్రజల్లో ప్రభుత్వ బ్యాంకులపై నమ్మకాన్ని వమ్ము చేసే ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి. మంచిర్యాల జిల్లా చెన్నూర్‌లో ఎస్‌బీఐ గోల్డ్ లోన్ గోల్‌మాల్ ఘటన మరువక ముందే నిర్మల్ జిల్లాలోని ఎస్‌బీఐలో మరో గోల్డ్ లోన్ గోల్ మాల్ వ్యవహారం బట్టబయలైంది. సేమ్ టూ సేమ్ ఇక్కడ కూడా ఆడిట్‌లోనే అక్రమాల భాగోతం బయటపడిరది.

మిగతా 7లో

# ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇస్తాం

- ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది
- ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు సమావేశం

7లో



తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

కృష్ణా జలాల్లో

# 904 టీఎంసీల కోసం ట్రిబ్యునల్‌లో తెలంగాణ సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఆ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్‌బొజ్జా, కార్యదర్శి పీజీ పాటిల్, చీఫ్ ఇంజనీర్లతో శనివారం సమీక్షించి, వారికి దిశానిర్దేశం చేశారు.

కృష్ణానదిలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కూడా వదులుకునేది లేదని సీఎం చెప్పారు. న్యాయ నిపుణులకు అవసరమైన ఆధారాలన్నీ ఇవ్వాలని నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు.



ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంటన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్‌కు అందించాలని తెలిపారు.

గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాను సాధించకపోగా, ఏపీకీ 512 టీఎంసీలు కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందనే చర్చ ఈ సమీక్షలో వచ్చింది. అప్పటి సీఎం కేసీఆర్ 299 టీఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్‌ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎం రేవంత్‌కు ఈ సందర్భంగా వివరించారు. గడిచిన పదేళ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటాను సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు.

కృష్ణానదిపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతోపాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు.

ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్‌ముందుకు తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌స్కీమ్‌ద్వారా రోజుకు పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందన్నారు. ఎక్కడ పడితే అక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవటంతోపాటు పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్‌కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్‌తో పాటు పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్ ప్రాజెక్టులు మూతపడే ప్రమాదం ముంచుకొచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందని తెలిపారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వినిపించాలని సీఎం ఆదేశించారు.

కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతోపాటు మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. ఇప్పటి వరకు తెలంగాణలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లనే కృష్ణా జలాశయాలను రాష్ట్రం వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరపున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం చెప్పారు.



# మెట్రో రైలు నడపలేం

- భారీ నష్టాల వల్ల హైదరాబాద్ మెట్రో నిర్వహణ కష్టమన్న ఎల్ అండ్ టీ
- తమ వల్ల కాదంటూ చేతులెత్తేసిన నిర్మాణ సంస్థ
- నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే యోచన
- కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శికి లేఖ రాసిన అధికారులు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

భాగ్యనగరానికి మణిహారంగా నిలిచిన హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణపై ఎల్ అండ్ టీ సంస్థ సంచలన వ్యాఖ్యలు చేసింది. వరుస నష్టాల కారణంగా మెట్రోను ఇకపై నడపడం తమ వల్ల కాదని, నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు తమ ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి జైదీప్‌కు ఎల్ అండ్ టీ ఉన్నతాధికారులు లేఖ రాశారు. గత కొంతకాలంగా మెట్రో రైలుకు ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని, దీనికి తోడు పేరుకుపోయిన బకాయిలతో సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని లేఖలో పేర్కొన్నారు.

టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం నిర్వహణ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని, ఈ పరిస్థితుల్లో మెట్రోను నడపడం తమకు భారంగా మారిందని ఎల్ అండ్ టీ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే, మెట్రో నిర్వహణను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలనే నిర్ణయానికి వచ్చినట్లు వారు తెలిపారు. ఒకవేళ మెట్రో నిర్వహణ కోసం స్పెషల్ పర్పస్ వెహికిల్‌ను ఏర్పాటు చేసి అప్పగించాలని సూచించినా సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఆర్థికంగా భారంగా పరిణమించిన మెట్రో రైలు నిర్వహణ తమ వల్ల కాదంటూ చేతులెత్తేసింది.

# కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసింది



(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డిని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు, ఎంపీలు కలుస్తారని తెలిపారు. కేటీఆర్ స్థాయిని మించి రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసింది గాంధీ కుటుంబమని చెప్పారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది కేసీఆర్ కుటుంబమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఇవాళ (శనివారం) మీడియాతో మాట్లాడారు.. కేటీఆర్ మీ రాజకీయ శకం ముగిసిందని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ మోక్షం కోసం కేటీఆర్ రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావులు పార్టీని బీజేపీలో విలీనం చేయడానికి చూశారని కవిత చెప్పారని గుర్తు చేశారు. మానసికంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అయిందని స్పష్టం చేశారు. సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవాలని మోదీ కాళ్ళు మొక్కి బయటపడాలని చూస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల గురించి రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడుతారని ప్రశ్నించారు. కేటీఆర్ ,హరీష్ రావు మోదీ దగ్గర మొకరిల్లడానికి, మళ్ళీ మోదీని కలువాలని చూసేది వాస్తవం కాదా..? అని నిలదీశారు.

కేసీఆర్ పది ఏండ్లు పాలించి వందేండ్లకు సరిపడా దోచుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. స్పీకర్, ఎమ్మెల్యేల మధ్య నడుస్తున్న వ్యవహారమని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు చెప్పిన దాన్ని స్పీకర్ ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ వాది సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తే సిగ్గు లేకుండా బీఆర్ఎస్ మద్దతు ఇవ్వలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశం ప్రధాని మోదీ, రాహుల్ గాంధీగా విడిపోయిందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దేశ భవిష్యత్తును, రాజ్యాంగాన్ని కాపాడాలని తపన పడుతున్నారని పేర్కొన్నారు.

మోదీ ఓట్ చోరీ చేసి మూడో సారి అధికారంలోకి ఎలా వచ్చారో.. ఆధారాలతో సహా రాహుల్ గాంధీ బయటపెట్టారని తెలిపారు. ఓట్ చోరీ చేసి మోదీ దొరికిపోయారని ఆరోపించారు. సీబీఐ, ఈడీల మీద నమ్మకం లేదని రాహుల్ గాంధీ చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీతో తాను కూడా ఏకీభవిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అందుకే కేటీఆర్ లాంటి వాళ్ళతో మోదీ మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పజెప్పితే 48 గంటల్లో తెలుస్తామన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసి, రాజ్యాంగం మార్చి మనువాద రాజాకీయం చేయాలనుకున్న బీజేపీతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తుందని విమర్శించారు.

# డెంటల్ కాలేజీని మళ్లీ తెచ్చుకుంటాం



(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం యువత డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమ్స్ వంటి వ్యసనాల బారిన పడుతోందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది కేవలం ఉద్యోగాలు, ర్యాంకుల కోసమే కాకుండా, ఒక ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుచేయడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని, గెలుపు ఓటములను తట్టుకునే స్ఫూర్తిని అవి అందిస్తాయని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా రంగంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. గురు పూజోత్సవం రోజున ప్రభుత్వం కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులనే కాకుండా ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా సత్కరించి వారి సేవలను గుర్తించాలని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# యూరియా సరఫరాకు వెబ్‌సైట్ పద్ధతి

(మొదటి పేజీ తరువాయి)



వెబ్‌సైట్ విధానం ద్వారా అవసరమైన మేర యూరియా సరఫరా జరిగేలా చర్యలు చేపట్టనున్నారు. జిల్లాలో రైతు ఎక్కడ యూరియా తీసుకున్నా, ఎన్ని బస్తాలు తీసుకున్నా ఈవెబ్‌సైట్ ద్వారా తెలుస్తుందని అధికారులు వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో వ్యవసాయ శాఖ వద్ద 3.13 లక్షల మంది రైతులకు సంబంధించి పూర్తి సమాచారం ఉంది. అక్టోబరు 1వ తేదీ నుంచి ఈ పద్ధతి ద్వారా యూరియా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. యూరియా డిస్ట్రిబ్యూషన్ ఇన్ నాగర్‌కర్నూల్ అనే పేరుతో ఉన్న వెబ్‌సైట్‌కు సంబంధించి డీలర్లు, ఏవోలు, ఏఈవో తదితర అధికారులకు లాగిన్లు ఇస్తారు. రైతు పేరు, పట్టాదారు పాసుబుక్, మండలం, గ్రామం, రైతు సెల్‌ఫోన్ నంబరు, ఎన్ని ఎకరాలు తదితరాల సమాచారం వ్యవసాయ శాఖ ఉంది. ఈ సమాచారమంతా ఈ వెబ్‌సైట్‌లో ఉంచుతారు. మొక్కజొన్న పంటకు ఎకరాకు నాలుగు బస్తాలు, వరికి ఎకరాకు 2 బస్తాలు, మిగిలిన వాటికి ఎకరాకు ఒక్క బస్తా ప్రకారం అందులో నమోదు చేసి ఉంచుతారు. ఒకరైతుకు ఉన్న భూమి ఆధారంగా ఎన్ని బస్తాలకు అర్హుడు అనేది ఎంటర్ చేస్తారు. దీంతో ఏ రైతు ఎన్ని బస్తాలు తీసుకెళ్లారనే వివరాలు డిస్‌ప్లే అవుతాయి. రైతులు ఏ పంటలు వేశారనే వివరాలను ఏఈవోలు నమోదు చేస్తారు. దీనివల్ల ఇష్టానుసారంగా యూరియా బస్తాలు తీసుకెళ్లే అవకాశం ఉండదు.

యాసంగిలో నాలుగు లక్షల ఎకరాలు సాగు చేయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దానికి తగ్గట్టుగా యూరియాను కట్టుదిట్టంగా సరఫరా చేయాలనే లక్ష్యంతో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. దీనివల్ల యూరియా సంచిలు పక్కదారి పట్టే అవకాశం ఉండదు.

# కొండా సురేఖపై కాంగ్రెస్ ఎమ్మెల్యే తీవ్ర వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)





మంత్రి పదవిలో ఉన్నవారు నియోజకవర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లాలని, అనవసరంగా చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేయకూడదని ఆయన సూచించారు. తన నియోజకవర్గంలోని ప్రసిద్ధ భద్రకాళి ఆలయ కమిటీ సభ్యుల నియామకంలో మంత్రి సురేఖ తనకు నచ్చిన వారికి పదవులు ఇప్పించడం సముచితం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నాయిని, మంత్రి జోక్యం గురించి పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతానని స్పష్టం చేశారు. ఒకే పార్టీకి చెందిన మంత్రి, ఎమ్మెల్యే మధ్య ఇలాంటి బహిరంగ విమర్శలు వెలువడటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఆలయ కమిటీ నియామకాల వివాదం వీరి మధ్య విభేదాలను మరింత తీవ్రతరం చేసింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





# కీసరలో ఘోర రోడ్డు ప్రమాదం సాఫ్ట్వేర్ ఇంజినీర్ మృతి

**కీసర, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుని, సాఫ్ట్వేర్ ఇంజినీర్ ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఎల్లారెడ్డిగూడ, కాప్రాకు చెందిన గౌరవ్ (32) తన కారులో తిమ్మాయిపల్లి నుండి కీసర వైపు ప్రయాణిస్తున్న సమయంలో, తిమ్మాయిపల్లి ఉరి శివారులో ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టాడు.టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఢీకొన్న వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, గౌరవ్‌ను సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన మృతిచెందాడు.కీసర పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. టిప్పర్ డ్రైవర్‌ను విచారణకు లోనుచేసి, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం ప్రమాదానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు.స్థానికులు మాట్లాడుతూ,తిమ్మాయిపల్లి-కీసర రహదారి భద్రతా ప్రమాణాలు తక్కువగా ఉండటం వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. గౌరవ్ మృతి కమ్యూనిటీకి తీవ్రమైన విషాదాన్ని మిగిల్చింది.




# మల్కాజ్గిరి రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్‌లు నిలిపివేత స్థానిక ప్రయాణికులకు ఉపశమనం

**మల్కాజ్గిరి, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజ్గిరి రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపేలా చేపట్టిన చర్యలు స్థానికుల్లో హర్షాన్ని కలిగించాయి. ముఖ్యంగా దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు, హైదరాబాద్ నగరానికి మధ్య ప్రయాణించే వారికి ఇది గొప్ప అవకాశం. ఇప్పటివరకు ప్రధాన స్టేషన్లకే పరిమితమైన ఎక్స్‌ప్రెస్ సేవలు ఇప్పుడు మల్కాజ్గిరిని కూడా కలుపుకోవడం వల్ల సమయం, ప్రయాణ ఖర్చు రెండూ ఆదా అవుతాయని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. జెడ్ ఆర్ యు సి సి సభ్యుడు నూర్ ఇటీవల రైల్వే సమావేశంలో, "దూర ప్రాంతాల నుండి వచ్చే రైళ్లను మల్కాజ్గిరి స్టేషన్‌లో కొన్ని నిమిషాలు నిలిపితే, ప్రయాణికులు ఇక్కడ దిగి తమ గమ్యస్థానాలకు వెళ్లేందుకు సౌలభ్యం కలుగుతుంది" అని వినతి చేశారు. దీనికి స్పందించిన రైల్వే అధికారులు, ఇప్పటికే ప్రయోగాత్మకంగా 8 ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపేలా చర్యలు చేపట్టారు.శనివారం నాడు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి మొదటగా హైదరాబాద్ - హిసార్ ఎక్స్‌ప్రెస్ నిలిపి, స్థానిక ప్రజలు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతించారు. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, పి సి ఓ యం కే పద్మజ, డి ఆర్ యం సంతోష్ కుమార్ వర్మ, హైదరాబాద్, డాక్టర్ ఆర్ గోపాలకృష్ణన్, సికింద్రాబాద్ డి ఆర్ యం లకు ట్రావెలర్స్ అసోసియేషన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది. స్టేషన్ మేనేజర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రయాణికుల సంఘ ప్రతినిధులు ఏ వి స్వామి, పి భరద్వాజ్, హసీనా, వై శంకర్ రావు, వెంకటేష్ ఆచారి, ఎన్ సత్యమూర్తి, రోషన్ తదితరులు పాల్గొని, ప్రయాణికుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ నిర్ణయాన్ని అభినందించారు.ఈ సందర్భంగా వారు దేశ ప్రధాని నరేంద్ర మోదీకి ముందస్తుగా జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మల్కాజ్గిరి ప్రాంతంలో ప్రయాణ సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో, స్థానిక ప్రజల నుండి మంచి స్పందన లభించింది.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**రూ.55 లక్షల వ్యయంతో డ్రైనేజీ, రోడ్డు పనులు ప్రారంభం**

**మౌలాలి, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, షఫీ నగర్‌లలో రూ.28 లక్షల వ్యయంతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే షాదుల్లా నగర్‌లో రూ.27 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుభారంభం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల నిత్యజీవితానికి అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మల్కాజ్‌గిరిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం" అని పేర్కొన్నారు. త్వరలోనే మరిన్ని పనులు ప్రారంభమవుతాయని కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మధురిమ, స్థానిక నాయకులు అమీనుద్దీన్, మేకల రామ్ యాదవ్, సత్యనారాయణ, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, ఆది నారాయణ, మారుతి ప్రసాద్, సంతోష్ గుప్త, హేమంత్ పటేల్, నవాబ్, దినేష్, మురళి నాయుడు, గణేష్, ఉషశ్రీ, గాయత్రీ మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రభుత్వం చేపట్టిన ఈ అభివృద్ధి పనులు నీటి పారుదల సమస్యలు, రవాణా అసౌకర్యాలను తగ్గించడంతో పాటు ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు అందిస్తాయని స్థానికులు అభినందించారు.




# అంకమ్మ తల్లి సాక్షిగా.. బేతుపల్లిలో భగవద్గీత కోటి పారాయణం ఘనంగా!

**సత్తుపల్లి, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో అంకమ్మతల్లి దేవాలయంలో భగవద్గీత కోటి పారాయణ పఠనం భక్తిశ్రద్ధల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి పరిసర గ్రామాల నుండి వచ్చిన సుమారు 2000 మంది భక్తులు పాల్గొని భగవద్గీత కోటి పారాయణాన్ని ఏకాగ్రతతో పఠించారు. పారాయణ అనంతరం అన్నప్రసాదం వితరణ జరగగా, వేలాది మంది భక్తులు దానిలో పాల్గొన్నారు. ఈ విశిష్ట కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ పెద్దలు, మిత్రులు, మహిళామూర్తులు సహకరించగా, ప్రత్యేకంగా భగవద్గీత మెంటర్ వేణు నూతల అనూష సహకారం అందించారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారిలో విజయ్, మంద శివ యాదవ్, పాకనాటి హరిబాబు, ఓరుగంటి వెంకటేశ్వరరావు, జస్వంత్, నాగేశ్వరరావు, ఏ.సూరి రాజారావు తదితరులు ఉన్నారు. భక్తులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదవాలి. అందులోని మేలును మరొక పది మందికి చెప్పాలి. శ్రీకృష్ణుడు గీతా ఉపన్యాసం ద్వారా మానవజాతిని మేల్కొలిపినట్లే, ప్రపంచం మొత్తం గీతా పారాయణం చేయడం వల్ల సుఖశాంతులు నెలకొంటాయి అని అభిప్రాయపడ్డారు. సద్గుణాలతో జీవించాలంటే భగవద్గీతే దిక్సూచి. ఈ రోజు ప్రపంచ దేశాలన్నీ గీతా పారాయణం చేయడం దానికి సాక్ష్యమే. శ్రీకృష్ణ పరమాత్మ కృపతో యావత్ మానవ జాతి సద్గుణ జీవనం గడపాలని మనసారా కోరుకుంటున్నాం అని భక్తజనం తెలిపారు.




# నాగరం మున్సిపాలిటీ అభివృద్ధికి జేఏసి సర్వసభ్య అధ్యక్షుల సమావేశం

**నాగరం, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** నాగరం మున్సిపాలిటీ పరిధిలోని సమగ్ర అభివృద్ధికి దోహదపడడానికి, జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) శనివారం రోజు ఎంవైఆర్ గార్డెన్స్‌లో సర్వసభ్య అధ్యక్షుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ సమావేశంలో ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్, శానిటేషన్, పబ్లిక్ సేఫ్టీ, పర్యావరణ అంశాలు తదితర కీలక సమస్యలపై చర్చ జరిగింది.సభలో పాల్గొన్న ముఖ్య నేతలు: ముప్పు శ్రీనివాస్ (కాంగ్రెస్), సి. శ్రీనివాస్ రెడ్డి (జనసమితి), జంగా రెడ్డి, ఉమా మహేశ్వర్ (టిడిపి), ఎన్. శ్రీనివాస్, సాయినాథ్ గౌడ్ (బిఆర్ఎస్), కేశవ్ రెడ్డి (బిజెపి), జయకుమార్, పి. జితేందర్ రెడ్డి, జి. కమలాకర్ (జేఏసీ). సమావేశంలో మౌలిక సదుపాయాలు మరియు ట్రాఫిక్ వ్యవస్థకు సంబంధించి క్రింది అంశాలు నిర్ణయించ బడ్డాయి:అన్ని రోడ్లు, గుంతలను వెంటనే మరమ్మతు చేయడం.శిల్పా లేఅవుట్‌ను ప్రధాన రహదారికి కలిపే యుటర్న్ సౌకర్యవంతం చేయడం; ట్రాఫిక్ సిగ్నల్ కోసం అభ్యర్ధన సమర్పించడం.నాగరం జంక్షన్ వద్ద కీసరనగరం ప్రధాన రహదారి నుండి ఉచిత ఎడమ మలుపు అమలు. మంగళవారం మార్కెట్‌ను శిల్పా నగర్ వాటర్ ట్యాంక్ సమీపంలో తరలించడం.ఎస్వీ నగర్ బస్ స్టాప్ పునరుద్ధరణ.శానిటేషన్, డ్రైనేజీ మరియు పబ్లిక్ సేఫ్టీ అంశాల్లో :అన్ని డ్రైనేజీ వ్యవస్థలను పక్షం రోజుల కోసారి శుభ్రపరచడం.దెబ్బతిన్న డ్రైనేజీ మౌలిక సదుపాయాల మరమ్మతు.వీధి దీపాలు ఏర్పాటు, తాగునీటి సరఫరా సమస్యల పరిష్కారం, వీధి కుక్కల బెడద నివారణ.పర్యావరణ మరియు పట్టణ ప్రణాళికలో:ధయార్కుంట సరస్సు సుందరీకరణ.పాదచారుల ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించడం. సభలో చర్చించిన అంశాలను భవిష్యత్ కార్యాచరణ కోసం నమోదు చేసి, జాయింట్ యాక్షన్ కమిటీ అన్ని పార్టీ నేతలకు మద్దతు మరియు నిబద్ధతకు కృతజ్ఞతలు తెలియజేసింది. నగరం అభివృద్ధిని సమీక్షించడానికి మరియు మరిన్ని చర్యలు ప్లాన్ చేయడానికి తదుపరి సమావేశాలను కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించబడింది.




# చిల్కానగర్‌లో ఫ్రీ మెగా మెడికల్ క్యాంప్‌కు మంచిస్పందన కార్పొరేటర్ బన్నాల

## చికిత్స ముందుగానే తెలుసుకుంటే వైద్యం సులువు.. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

**చిల్కానగర్, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాలలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఫ్రీ మెగా మెడికల్ క్యాంప్ ను లాంఛనంగా ప్రారంభించారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తిస్తే చికిత్స సులభంగా జరగుతుంది. చిల్కానగర్ ప్రజలు ఈ మెడికల్ క్యాంపును పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇంత మంచి స్పందన వస్తుందని ఊహించలేదు" అని అన్నారు. క్యాంపులో కేర్ హాస్పిటల్, స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్, క్లావ్ డెంటల్ హాస్పిటల్, ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ హాస్పిటల్ సహకారంతో ఉచిత పరీక్షలు నిర్వహించారు. పేదలు అధికంగా నివసించే ప్రాంతంలో ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ప్రశంసనీయమని, దీనికి తోడ్పడిన చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ విజయ రమేష్, ట్రస్టీ పుష్పా రెడ్డి, మేనేజర్ రమేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే, ఇటువంటి మెడికల్ క్యాంపులను ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించాలని కోరుతూ, ప్రాంత ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.చైల్డ్ వికాస్ ఫౌండేషన్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ, "ఈ క్యాంపులో పరీక్షలు నిర్వహించిన ప్రజల్లో దీర్ఘకాలిక మరియు ఇతర సమస్యలు గుర్తించిన వారికి పూర్తిగా ఉచితంగా చికిత్సలు, అవసరమైనప్పుడు ఆపరేషన్లు కూడా నిర్వహిస్తాం. మూడు నెలలకు ఒకసారి చిల్కానగర్ ప్రాంతంలో క్యాంపును ఏర్పాటు చేస్తాం" అని తెలిపారు.ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాన్ని ఈ క్యాంపుకు అందించిన కార్పొరేటర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ పాస్టర్ అసోసియేషన్ పెద్దలు గోనె ఫిలిప్స్, సీనియర్ నాయకులు ఏదుళ్ల కొండల్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్, బలరాం, ముద్దం శ్రీనివాస్ యాదవ్, అబ్బు బాయ్, శ్యామ్, అలాగే చైల్డ్ వికాస్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# గౌతమ్ నగర్‌లో కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్‌ఎస్‌లో చేరి పార్టీకి శక్తిని పెంచారు

**గౌతమ్ నగర్, సెప్టెంబర్ 13(తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, కాంగ్రెస్ మరియు బీజేపీకి చెందిన ప్రముఖ నేతలు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్వయంగా వారిని పార్టీలోకి ఆహ్వానించి, పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, మరియు ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



శనివారం రోజు బీఆర్ఎస్‌లో చేరిన యువ నాయకులు:మధుకర్ రెడ్డి (బీజేపీ), నాగరాజు (కాంగ్రెస్),రాంప్రసాద్, అజయ్ కాంత్ రెడ్డి, మహేష్ యాదవ్ (కాంగ్రెస్), అనిల్ (కాంగ్రెస్),సుమన్, వికాస్, అఖిలేష్, భగత్, రవి, సన్నీ కుమార్, దినేష్ కుమార్, రంజన్, బిబిన్, సుధాం (బీజేపీ), మల్లయ్య, వీర రాజు (కాంగ్రెస్), పెద్దిరాజు (కాంగ్రెస్), సత్తిబాబు (కాంగ్రెస్), వంశీ, మనోజ్, మనోహర్, బబ్లు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, “బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, ప్రజాహితం కోసం నిరంతరం పని చేస్తోంది. యువతలో భాగస్వామ్యం ఉంటే పార్టీ మరింత బలపడుతుంది. నేడు పార్టీలో చేరిన యువ నాయకులు గౌతమ్ నగర్ ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో ముందుకు సాగుతారని ఆశిస్తున్నాము” అన్నారు.పార్టీ నాయకులు పేర్కొన్నట్టు, యువ నేతలు స్థానిక సమస్యలను పరిష్కరించడం లో, ప్రజలకు సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తారు. ఈ వేడుక ద్వారా బీఆర్ఎస్ పార్టీ యువ శక్తిని ఆకర్షించి, భవిష్యత్తులో పార్టీ సామర్థ్యాన్ని మరింత బలపరుస్తుందని అంచనా వేసుతున్నారు.



# ఆనందబాగ్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఎంపి ఈటల రాజేందర్ హామీ

## రూ.5 లక్షల నిధులు కేటాయింపు

**మల్కాజ్గిరి, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను, మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో ఆనందబాగ్ రైల్వే స్టేషన్ సాధన సమితి సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎంపికి వివరించారు.ఈ సందర్భంగా, మల్కాజ్గిరి నియోజకవర్గ పరిధిలో ఆర్.యూ.బి (రైల్వే అండర్ బ్రిడ్జ్), ఆర్.ఓ.బి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) పనులను కేంద్ర ప్రభుత్వ నిధులతో వేగంగా పూర్తి చేస్తున్నందుకు ఎంపిని సమితి సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని, అభివృద్ధి పనులు శ్రద్ధగా ముందుకెళ్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే సమయంలో, ఆనందబాగ్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు. స్టేషన్ ఆధునికీకరణ, ప్రయాణికులకు సౌకర్యాల కల్పన కోసం ఎంపి సహకారం అవసరమని విన్నవించారు.దీనిపై స్పందించిన ఎంపి ఈటల రాజేందర్, సమితి సభ్యుల కోరిక మేరకు ఎం.ఎం.టి.ఎస్ స్టేషన్ ప్లాట్‌ఫారమ్ పనులకు రూ. 5 లక్షల నిధిని కేటాయిస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సహకారం అందిస్తానని తెలిపారు.ఈ సమావేశంలో కార్పొరేటర్ శ్రవణ్, జెడ్ఆర్ యుసిసి సభ్యులు నూర్, శాస్త్రి, నాగేశ్వరావు తదితరులు పాల్గొని, అభివృద్ధికి తమ సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ ప్రయత్నంతో ఆనందబాగ్ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని సమితి ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వాసవి క్లబ్100 రోజుల్లో 100 మొక్కలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినారు

**పర్యావరణ పరిరక్షణకు ముందడుగు**

**కాప్రా, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రకృతి రక్షణపై ప్రజల్లో అవగాహన పెంచాలనే లక్ష్యంతో, వాసవి క్లబ్స్ కాప్రా సర్కిల్ చేపట్టిన “100 రోజుల్లో 100 మొక్కలు” వృక్షార్చన కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బీ డివిజన్‌లోని హెచ్ బీ కాలనీ ఫేజ్ 1 గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్ ముఖ్య అతిథిగా హాజరై వాసవి క్లబ్ ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వాసవి క్లబ్ ప్రతినిధులు, కాప్రా సర్కిల్ అంతర్జాతీయ అధ్యక్షుడు విఎన్ డైమండ్ కేజీ సిఎఫ్ ఎరుకుల్లా రామకృష్ణ ఇచ్చిన దిశానిర్దేశంతో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. “ఈ కార్యక్రమం కేవలం మొక్కలు నాటడమే కాదు, మన పిల్లల భవిష్యత్తును కాపాడటానికి వేసే అడుగు” అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ ప్రభుదాస్ విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేసి, వాటిని సంరక్షించి పెంచాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. ఈ సందర్భంగా సెయింట్ పాల్స్ పాఠశాల విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని పర్యావరణంపై అవగాహన కార్యక్రమాల్లో భాగమయ్యారు. చిన్న వయస్సు లోనే ప్రకృతి విలువలు అర్థం చేసుకునేలా చేయడం ఈ కార్యక్రమానికి ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు వివరించారు.
అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ వి ఎన్ గోల్డెన్ కేజీ సిఎఫ్ మశెట్టి ఉపేందర్, డిస్టిక్ గవర్నర్ విఎన్ ఎరుకుల్ల ప్రదీప్ కుమార్, దిష్టికి ఇంచార్జులు ఖడ్గం వెంకటేష్, చమర్తి శ్రీనివాస్, రీజన్ చైర్పర్సన్ గాదె రాజేష్, జోన్ చైర్పర్సన్ గౌరిశెట్టి రామచంద్రం, క్లబ్ కార్యదర్శులు, ఖజాంచీలు, పూర్వాధ్యక్షులు, ఈసీ సభ్యులు, సెయింట్ పాల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తిరెడ్డి, సంక్షేమ సంఘ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.వాసవి క్లబ్ ప్రతినిధులు, “ప్రతి మొక్క ఒక జీవానికి మూలం, ప్రతి అడుగు పచ్చదనానికి అడుగు” అని పేర్కొంటూ, ప్రజలు ముందుకు వచ్చి ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పర్యావరణంపై చైతన్యం పెంచడమే కాకుండా, అందరూ కలిసి చర్యలు తీసుకుంటే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని చెప్పారు.






# అన్నపూర్ణ కాలనీలో ఉచిత మెడికల్ క్యాంప్

## సీనియర్ సిటిజన్స్, మహిళలకు ఆరోగ్య సేవలు

**మల్లాపూర్ ,సెప్టెంబర్ 13(తెలంగాణ ముచ్చట్లు):** మల్లాపూర్ డివిజన్,ఈస్ట్,అన్నపూర్ణ కాలనీ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంచుతూ, సీనియర్ సిటిజన్స్ మరియు మహిళలకు ప్రత్యేకంగా ఉచిత మెడికల్ క్యాంప్‌ను శనివారం రోజు విజయవంతంగా నిర్వహించారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సోషల్ జస్టిస్ శాఖ, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అండ్ డిసబిలిటీ ఆఫ్ పర్సన్స్ ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది.డా. షిఫా, నర్స్ శాంతి నేతృత్వంలో వైద్య సేవలు అందించగా, స్థానికంగా నివసిస్తున్న వృద్ధులు, మహిళలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు సుమారు వంద మందికి పైగా హాజరయ్యారు. బ్లడ్ ప్రెషర్ పరీక్షలు, షుగర్ టెస్టులు, ప్రాథమిక వైద్య పరీక్షలు, మందుల పంపిణీ వంటి సేవలు అందించారు. వృద్ధుల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేకంగా కౌన్సిలింగ్ కూడా ఏర్పాటు చేశారు. గత మూడు సంవత్సరాలుగా ఇదే ప్రాంతంలో ఈ మెడికల్ క్యాంప్‌ను కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. “సీనియర్ సిటిజన్స్‌కు ఆరోగ్య సేవలు అందించడం సమాజానికి మనం ఇవ్వగల గొప్ప సేవ” అని కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.క్యాంప్‌కు ముఖ్య అతిథులుగా గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, స్టేట్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పిఎస్ఎన్ చౌదరి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు కాలనీ ప్రెసిడెంట్ డా. కటర్ల శేఖర్ బాబు నాయకత్వం వహించారు. “ప్రజల ఆరోగ్యం ముఖ్యమైనది. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం మరింత విస్తరించాలని, అందరికీ ఉపయోగపడాలని కోరుకుంటున్నాం” అని ఆయన పేర్కొన్నారు.ఈ క్యాంప్‌ను స్థానిక ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు ఎంతో ఆదరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని నిర్వాహకులు నిర్ణయించారు.

# పెండింగ్‌లో ఉన్న రూ,8000 కోట్ల ఫీజులు, ఉపకారవేతనాలు విడుదల చేయాలి

## ప్రైవేట్ కళాశాలల బంద్‌కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు

**కాప్రా, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ, బీఈడీ, ఫార్మా, పాలిటెక్నిక్ వంటి వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు చెల్లించాల్సిన బోధనా ఫీజులు మరియు ఉపకార వేతనాల బకాయిలు సుమారు రూ,8000 కోట్లు పెండింగ్‌లో ఉండటంతో, వాటిని వెంటనే విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) డిమాండ్ చేసింది.ఈ నెల 15వ తేదీ నుంచి తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ & పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ (టీపీ డీపీఎం ఏ), ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇనిస్టిట్యూషన్స్ (ఫతీ) చేపట్టనున్న కళాశాలల బంద్‌కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి వై జంక్షన్ వరకు చెవిలో పూలు పెట్టుకుని విద్యార్థులు, యువజన సంఘాల నాయకులు వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ మాట్లాడుతూ, “ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు విద్యార్థులను విస్మరించడం దురదృష్టకరం. ముఖ్యమంత్రి విద్యార్థుల సమస్యలపై దృష్టిసారించి న్యాయం చేయాలి” అని పేర్కొన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు ఉపకారవేతనాలు, ఫీజులు విడుదల కాకపోవడంతో ఉన్నత విద్య అభ్యసించాలంటే అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 202125 విద్యాసంవత్సరానికి సంబంధించిన రు,7000 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉండగా, ఇప్పుడు 202526కు అదనంగా రూ,1000 కోట్లు అవసరమవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇంటర్ కళాశాలల్లో 9 లక్షల మంది, డిగ్రీ కళాశాలల్లో 6 లక్షల మంది, ఇంజనీరింగ్ కళాశాలల్లో 1.20 లక్షల మంది, పీజీ కళాశాలల్లో 20 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరిలో ఎక్కువ మంది ఉపకారవేతనాల మీద ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఫీజులు చెల్లించకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాలలు అధ్యాపకుల జీతాలు ఇవ్వలేక, విద్యార్థులకు సరైన సేవలు అందించలేక నష్టాలు చవిచూస్తున్నాయని, కొన్ని చోట్ల విద్యార్థులు తీవ్ర ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు పేర్కొన్నారు.దసరా పండగ లోపు పెండింగ్ బిల్లులను చెల్లించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహామూద్, ఉపాధ్యక్షుడు కె. కళ్యాణ్, రాజ్‌కుమార్, మహేష్, విశాల్, నితిన్, కార్తీక్, భరద్వాజ్, రాణా, నదీమ్, కిషోర్ పాల్గొన్నారు.




# జాతీయ లోక్ అదాలత్ ఘనంగా నిర్వహణ

**కుషాయిగూడ, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజ్గిరి జిల్లా కోర్ట్ ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ ఘనంగా జరిగింది. కార్యక్రమం జాతీయ న్యాయసేవాధికార సంస్థ, న్యూఢిల్లీ మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మల్కాజ్గిరిలో ప్రారంభించబడింది. ప్రారంభోత్సవంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. ఎన్. శ్రీదేవి మరియు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారుల చేతులు మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.కేసుల పరిష్కారం:జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ/సీనియర్ సివిల్ జడ్జి డి. కిరణ్ కుమార్ ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసుల వివరాలను పాఠకులకు వివరించారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, మైంటెనెన్స్, ఎన్ఐ ఆక్ట్, వాహన ప్రమాదం భీమా, బ్యాంకు మరియు బీఎస్ఎన్ఎల్ సంబంధిత ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరించబడ్డాయి.ఫలితాలు: సివిల్ కేసులు: 151,క్రిమినల్ & ట్రాఫిక్ కేసులు: 62,103,ప్రీలిటిగేషన్ కేసులు (బ్యాంక్ & బీఎస్ఎన్ఎల్): 298.మొత్తం పరిహారం: రూ.95,02,279/ చెల్లింపులు జరగడం ద్వారా బాధితులకు న్యాయ పరిష్కారం కల్పించబడింది.పాల్గొన్న అధికారులు:మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి బి. తిరుపతి, ఇతర న్యాయ మూర్తులు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, అనేక న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్, పోలీసులు, బ్యాంక్ & బీఎస్ఎన్ఎల్ అధికారులు, కోర్ట్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రభావం:ఈ లోక్ అదాలత్ ద్వారా సున్నితమైన కేసుల న్యాయ పరిష్కారం మాత్రమే కాక, బాధితులకి తక్షణ పరిహారాలు కూడా లభించడంతో స్థానిక ప్రజల న్యాయ విశ్వాసం పెరిగింది.





# న్యాయం కోసం పోరాటాలను తీవ్రతరం చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి.**
**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి.**

**హసన్ పర్తి, సెప్టెంబర్ 13( తెలంగాణ ముచ్చట్లు):** 4వేల గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాల భూమిని పంచి తెలంగాణలో హైదరాబాద్ నిజాం అమానుషమైన నియంతృత్వ ఫ్యూడల్ విధానాలను,ప్రజలను తీవ్రంగా నిర్బంధిస్తూ స్త్రీలకు రక్షణ లేకుండా నిరంతరం భయభ్రాంతులకు గురి చేస్తున్న నిజాం తాబేదారులను తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మట్టి కరిపించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ,కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి తెలియజేశారు.

హసన్ పర్తి మండల కేంద్రంలో శనివారం రోజున మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్ర బిక్షపతి,నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ రజాకార్ గుండాలను,నిజాం సాయుధ దళాలను భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర మహాసభ పిలుపుతో రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,మగ్దుమ్ మైనోద్దీన్ సాయుధ ప్రతిఘటనకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. జాగిరిదారులు ,భూస్వాములు ,వ్యవసాయ కార్మికులపై,స్త్రీలపై,తిరగబడ్డ ప్రజలపై లాఠీ తూటాలు కురిపిస్తుంటే మట్టి మనుషులకు చైతన్యం అందించి బందూకులు పట్టించి దొరల పెత్తనాన్ని, నైజాం సైన్యాన్ని,భారత సైన్యాలను మట్టి కరిపించిన చరిత్ర తెలంగాణ సాయుధ పోరాట విప్లవ వీరులు అందించిన రక్త చరిత్ర తెలంగాణ విముక్తికి కారణమన్నారు.ఈ ప్రాంతంలో తోకల కొమరారెడ్డి,పాడి చంద్రారెడ్డి,గంగిళ్ళ లింగారెడ్డి,రేణిగుంట్ల ఐలయ్య,పురేడి మల్లయ్య పేద ప్రజల విముక్తి కోసం కుటుంబాలను త్యాగం చేసి అమరత్వం పొందిన వీరులని కొనియాడారు. వీరి స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, రాజ్యాంగ రక్షణ, లౌకిక వ్యవస్థ,సామాజిక న్యాయం కోసం పోరాటాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సాయిధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరించడాన్ని తిప్పి కొట్టి సాయుధ పోరాట చరిత్రను ప్రజల్లోకి తీసుకుపోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,భారత్ బచావో నాయకులు దోమ్మటి ప్రవీణ్ కుమార్,షేక్ బాబు, రేణిగుంట్ల రాజయ్య, నేదునూరి సాంబయ్య, గోపరాజు భద్రయ్య, బందెల తిరుపతి,వడ్లూరి సుధాకర్,అజయ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పీజీలో వనపర్తి రిత్విక్ రెడ్డికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

## జాతీయ స్థాయిలో 16వ ర్యాంక్ సాధన



**వనపర్తి,సెప్టెంబర్13(-తెలంగాణ ముచ్చట్లు):** వైద్య విద్యలో వనపర్తి జిల్లా మరో విశేష గౌరవాన్ని సొంతం చేసుకుంది. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన స్వప్న, భాస్కర్ రెడ్డి దంపతుల కుమారుడు డాక్టర్ సురవరం రిత్విక్ రెడ్డి, నీట్ పీజీ2025 పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్, జాతీయ స్థాయిలో 16వ ర్యాంక్‌ను సాధించారు.

2019లో జరిగిన నీట్ అండర్ గ్రాడ్యుయేట్ పరీక్షలో 430 ర్యాంక్‌తో ఎంపికైన రిత్విక్ రెడ్డి, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. వైద్య విద్యపై ఉన్న తపనతో 2025 నీట్ పీజీ పరీక్షకు స్వయంగా సన్నద్ధమై, 684 మార్కులు సాధించి దేశవ్యాప్తంగా 16వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా కాళోజి హెల్త్ యూనివర్సిటీ శుక్రవారం విడుదల చేసిన పీజీ ర్యాంకుల జాబితాలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన మొత్తం 7,179 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్టు ప్రకటించింది. అందులో రిత్విక్ రెడ్డి రాష్ట్రస్థాయిలో అగ్రస్థానం దక్కించుకున్నారు. కుమారుడి విజయానికి తల్లి స్వప్న గారి తపన, తండ్రి భాస్కర్ రెడ్డి గారి ప్రోత్సాహం ముఖ్య కారణమని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ అవసరాలను తగ్గించుకొని, ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూసుకోవడం ద్వారా స్వప్న తన కుమారుడి విద్యాభ్యాసానికి అండగా నిలిచినట్టు తెలిసింది. నానమ్మ, తాతయ్యల ఆశీస్సులు, తల్లిదండ్రుల కృషి, తన పట్టుదలతోనే ఈ విజయం సాధ్యమైందని రిత్విక్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించిన డాక్టర్ రిత్విక్ రెడ్డిని పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు అభినందిస్తున్నారు.

# తిరుపతి విమానాశ్రయంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ కడియం కావ్య

- తిరుపతిలో జరగనున్న మహిళా సాధికారత సాధన తొలి జాతీయ సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న స్పీకర్ ఓం బిర్లా
- దేశవ్యాప్తంగా 300 మంది ఎంపీలు,ఎమ్మెల్యేలతో పాల్గొననున్న విశిష్ట వేదిక
- మహిళల హక్కులు, స్వతంత్రత, సమాన అవకాశాలు,సమగ్ర అభివృద్ధిపై చర్చలు
- మహిళల సంక్షేమానికి మార్గదర్శకంగా నిలిచే నిర్ణయాలు వెలువడనున్న సదస్సు



**హన్మకొండ,సెప్టెంబర్13(తెలంగాణ ముచ్చట్లు):** తిరుపతి విమానాశ్రయంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు శనివారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వాగతం పలికారు. ఆదివారం తిరుపతిలో జరగనున్న మహిళా సాధికారత సాధన తొలి జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని ఎంపీ తెలిపారు. మహిళల సాధికారతను బలపరుస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వారి చురుకైన పాత్రను మరింత ముందుకు తీసుకెళ్లే వేదికగా ఈ సదస్సు నిలుస్తుందన్నారు.

మహిళల సంక్షేమానికి దోహదపడే అనేక కీలక నిర్ణయాలు ఈ సమావేశంలో తీసుకోబడతాయని, సమాజానికి మార్గదర్శకంగా నిలిచే చర్చలు జరగనున్నాయని డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. మహిళల హక్కులు, స్వతంత్రత, సమాన అవకాశాలు, సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై సవివరంగా చర్చలు జరిగే అవకాశం ఉందని ఆమె వివరించారు.





# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కు వినతి

## కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్

**గౌతమ్ నగర్, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజ్గిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ వార్డుల్లో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు సమగ్రంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, కొన్ని పనులు నిధుల కొరత వల్ల నిలిచిపోయాయని డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ అన్నారు. ఈ నేపథ్యంలో డివిజన్‌లోని అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని కోరుతూ, జోనల్ కమిషనర్ రవికిరణ్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజల రోజువారీ అవసరాలకు సంబంధించిన రహదారులు, కాలువలు, పార్కుల అభివృద్ధి, వీధి దీపాలు, తాగునీటి సదుపాయాలు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కార్పొరేటర్ కోరారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిధులు తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిని పరిశీలించిన జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి, నిధులు మంజూరుకు త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తి అయితే స్థానిక ప్రజలకు మెరుగైన జీవన సౌకర్యాలు అందుతాయని, డివిజన్ రూపురేఖలు మరింత మెరుగుపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల రామ్ యాదవ్, విజయ్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు.





# రెండో రోజుకు చేరిన గిరిజన ఆశ్రమ పాఠశాలల, హాస్టల్స్ ఉద్యోగుల సమ్మె!

**సత్తుపల్లి, సెప్టెంబర్ 13 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, డైలీవేజ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరింది. సత్తుపల్లి పట్టణంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ 2017లో జారీ చేసిన జి.ఓ. 527 వల్ల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు 12 వేల నుండి 9,200 రూపాయలకు తగ్గిపోయాయని, 2021లో వచ్చిన జి.ఓ. 64 కారణంగా డైలీవేజ్ కార్మికులకు నెలకు 4 నుండి 12 వేల రూపాయల వరకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ రెండు జి.ఓలను వెంటనే రద్దు చేసి, జి.ఓ. 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తదనంతరం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వర రావు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 10 నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, వాటిని వెంటనే విడుదల చేసి కనీస వేతనం 26 వేల రూపాయల చొప్పున చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేసి వారసత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తరువాత కార్మికులు వర్షంలోనూ నినాదాలతో ప్రదర్శనగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు వెళ్లారు. అనంతరం డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు బాలాజీ నాయక్ మద్దతు తెలిపారు. సమావేశం మరియు ప్రదర్శనలో కార్మికులు సీతారత్నం, లక్ష్మీదేవి, పార్వతి, సత్యావతి, లక్ష్మి, నాగమణి, ఎల్లమ్మ, పద్మ, జమలమ్మ, సునీత, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఛార్లీ కిర్క్ హత్య కేసులో కీలక మలుపు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, కన్జర్వేటివ్ నేత మరియు రాజకీయ ఇన్‌ఫ్లూయెన్సర్ ఛార్లీ కిర్క్ హత్యపై కీలక ప్రకటన చేశారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, కిర్క్‌ను హత్య చేసిన నిందితుడు ఇప్పుడు పోలీసుల కస్టడీలో ఉన్నాడని తెలిపారు. ఈ విషయాన్ని విని కిర్క్ అభిమానులు, కన్జర్వేటివ్ వర్గాలు కొంత ఊరట చెందాయి.ఘటన ఉటా వాలీ యూనివర్సిటీలో జరిగింది. అక్కడ ప్రసంగిస్తున్న ఛార్లీ కిర్క్‌ను నిందితుడు భవనం పైకప్పు మీద నుంచి లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపాడు. ఈ దాడి తర్వాత నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటన అమెరికా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రాజకీయ వర్గాల్లోనూ పెద్ద చర్చకు దారితీసింది. ట్రంప్ వివరించిన ప్రకారం, కిర్క్‌ను హత్య చేసిన వ్యక్తిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఈ సమాచారం తనకు కొన్ని క్షణాల క్రితం అందిందని ఆయన చెప్పారు. స్థానిక పోలీసులు, భద్రతా విభాగాలు అద్భుతంగా పని చేశాయని ఆయన అభినందించారు. నిందితుడు ఎవరన్న విషయాన్ని ఇంకా అధికారికంగా వెల్లడిరచలేదు. ఈ కేసు పట్టుకోవడంలో నిందితుడికి దగ్గరగా ఉన్న వ్యక్తి కీలక పాత్ర పోషించాడని ట్రంప్ వెల్లడిరచారు. కానీ ఆ వ్యక్తి ఎవరో మాత్రం ఆయన చెప్పడానికి నిరాకరించారు. అయితే ఆ వ్యక్తి ఇచ్చిన సమాచారంతోనే పోలీసులు నిందితుడిని గుర్తించారని చెప్పారు. ఒక దశలో నిందితుడి తండ్రే సమాచారాన్ని అందించినట్టు కూడా ఆయన సూచించారు. ట్రంప్ మాటల ప్రకారం, షూటర్ వయసు సుమారు 28 లేదా 29 సంవత్సరాలు ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం అతనిపై విచారణ కొనసాగుతుందని, త్వరలో పూర్తి వివరాలు వెలువడతాయని తెలిపారు. కిర్క్ హంతకుడికి డెత్ పెనాల్టీ విధించే అవకాశం ఉందని ట్రంప్ అభిప్రాయం వ్యక్తం చేశారు. 'ఒక మంచి వ్యక్తి అయిన ఛార్లీ కిర్క్ ఇలా దారుణంగా హత్యకు గురవడం చాలా బాధాకరం' అని ఆయన అన్నారు. చట్టపరమైన కఠిన శిక్ష తప్పనిసరిగా ఉండాలని సూచించారు. హత్య సమయంలో తీసిన షూటింగ్ వీడియోను చూడాలనే ఆసక్తి తనకు లేదని ట్రంప్ స్పష్టం చేశారు. 'అది చాలా దారుణంగా ఉందని విన్నాను. కిర్క్‌ను అలాంటి పరిస్థితిలో చూడాలని నాకు ఇష్టం లేదు' అని ఆయన అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# నేపాల్ తాత్కాలిక పీఎంగా సుశీల

నేపాల్ రాజకీయాల్లో ఒక కొత్త శకం మొదలైంది. దేశానికి తొలి మహిళా తాత్కాలిక ప్రధాని గా మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కీ ఎంపికయ్యారు. ఆమె కొద్దిసేపట్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా సానుకూల స్పందన పొందింది. ముఖ్యంగా జెన్‌జీ యువత ఆమె పేరును ప్రతిపాదించడం విశేషం. దీనికి నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ఆమోదం తెలిపారు. నిన్నటి నుంచి ఆర్మీ సమక్షంలో నిరసనకారులతో జరిగిన చర్చలు సఫలం కావడంతో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. అనంతరం పార్లమెంటును రద్దు చేశారు. గత కొంత కాలంగా నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొని ఉంది. ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. దీనిని పరిష్కరించడానికి ప్రభుత్వం, నిరసనకారుల మధ్య చాలా రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, రాజకీయంగా తటస్థంగా ఉన్న, దేశానికి సేవలందించిన ఒక ప్రముఖ వ్యక్తిని ప్రధానిగా ఎంపిక చేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగానే మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కీ పేరు తెరపైకి వచ్చింది. నిరసనకారులతో జరిగిన చర్చలు విజయవంతం కావడంతో తాత్కాలిక ప్రధానమంత్రి నియామకం సులభం అయింది. సుశీల కర్కీకి భారత్‌తో ప్రత్యేక అనుబంధం ఉంది. ఆమె భారతదేశంలో ఉన్నత విద్యను అభ్యసించారు. ఈ కారణంతో ఆమె భారత్‌కు బాగా సుపరిచితం. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి ఆమె సహాయపడతారని ఆశాభావం వ్యక్తమవుతోంది. నేపాల్‌లో ప్రస్తుత రాజకీయ అనిశ్చితిని తొలగించి, ఎన్నికలకు మార్గం సుగమం చేసే బాధ్యత ఆమె భుజాలపై ఉంది. ఆమె నాయకత్వంలో నేపాల్‌లో రాజకీయ స్థిరత్వం ఏర్పడుతుందని అందరూ ఆశిస్తున్నారు.

# పెళ్లిపై విముఖత తెలుపుతున్న కేరళ మహిళలు

పెళ్లి కాని యువతకు సాయం చేయాలనే మంచి ఉద్దేశంతో కేరళలోని ఓ గ్రామ పంచాయతీ చేపట్టిన కార్యక్రమానికి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. అయితే, ఈ స్పందన అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వివాహం కోసం యువకుల నుంచి దరఖాస్తులు వెల్లువెత్తగా, యువతుల నుంచి మాత్రం తీవ్ర నిరాసక్తత వ్యక్తమవుతోంది. ఈ విచిత్ర పరిస్థితి ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.కేరళలోని కన్నూరు జిల్లా పయ్యావూర్ గ్రామ పంచాయతీ 'పయ్యావూర్ మాంగల్యం' పేరుతో సామూహిక వివాహ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పెరుగుతున్న ఆర్థిక భారాలు, మారుతున్న సామాజిక పరిస్థితుల వల్ల వివాహానికి ఇబ్బందులు పడుతున్న యువతకు అండగా నిలవడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. కులాలు, మతాలతో సంబంధం లేకుండా ఎవరైనా ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు ప్రకటించారు.ఈ ప్రకటన వెలువడిన వెంటనే యువకుల నుంచి భారీ స్పందన వచ్చింది. పయ్యావూర్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున యువకులు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు 3,000 మందికి పైగా పురుషులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అయితే, అదే సమయంలో దరఖాస్తు చేసుకున్న యువతుల సంఖ్య 200 మాత్రమే ఉండటం గమనార్హం. వధూవరుల మధ్య ఈ భారీ వ్యత్యాసంతో అధికారులు సైతం ఆశ్చర్యపోయారు.ఈ నేపథ్యంలో పురుషుల నుంచి దరఖాస్తుల స్వీకరణను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పంచాయతీ అధికారులు ప్రకటించారు. అయితే, యువతుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మహిళలు సులభంగా దరఖాస్తు చేసుకునేందుకు 'సింగిల్స్ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్' ద్వారా కూడా అవకాశం కల్పించారు.

# ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు


దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి బాంబు బెదిరింపులు తీవ్ర కలకలం సృష్టించాయి. ఈమధ్య కాలంలోనే నగరంలోని అనేక పాఠశాలలకు వరుసగా బాంబు బెదిరింపులు వచ్చిన ఉదంతం మరువకముందే.. తాజాగా ఢిల్లీ హైకోర్టుకు కూడా ఇదే తరహా బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనతో పోలీసులు, భద్రతా బలగాలు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యాయి. కోర్టు ప్రాంగణంలో భయానక వాతావరణం నెలకొంది. ఢిల్లీ పోలీసు వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం.. శుక్రవారం రోజు ఉదయం ఢిల్లీ హైకోర్టుకు ఒక ఈమెయిల్ వచ్చింది. ఆ మెయిల్‌లో ''మేము కోర్టు ప్రాంగణంలో మూడు బాంబులు అమర్చాం. మరికాసేపట్లో అవి పేలతాయి'' అని బెదిరించారు. అంతేకాకుండా మధ్యాహ్నం 2 గంటల లోపు కోర్టును ఖాళీ చేయాలని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఏయే ప్రదేశాల్లో పేలుడు పదార్థాలు పెట్టారనేది మాత్రం ఆ మెయిల్‌లో తెలియజేయలేదు. ఈ బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తమైన అధికారులు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో పోలీసు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ముందు జాగ్రత్త చర్యగా.. కోర్టులో ఉన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది, సందర్శకులను తక్షణమే భవనం నుంచి బయటకు పంపించారు. ప్రాంగణమంతా ఒక్కసారిగా ఖాళీ అయ్యింది. నిమిషాల వ్యవధిలోనే కోర్టు బయట భారీ ఎత్తున భద్రతా సిబ్బంది మోహరించారు. కోర్టు ప్రాంగణంలోకి ఎవరినీ అనుమతించలేదు. మరోవైపు బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ బృందాలు కలిసి కోర్టు భవనం లోపల, బయట క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. సుమారు గంట చేసిన ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభించలేదు. దీంతో అది తప్పుడు బెదిరింపు అని తేలింది. అయినప్పటికీ.. భద్రతా పరమైన ప్రమాణాల దృష్ట్యా పోలీసులు పూర్తి స్థాయిలో తనిఖీలు కొనసాగించారు. ఈ బాంబు బెదిరింపుతో కోర్టు కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. పలు ముఖ్యమైన విచారణలు, కేసుల వాదనలు వాయిదా పడ్డాయి. కోర్టు ప్రాంగణం బయట పెద్ద సంఖ్యలో న్యాయవాదులు, కక్షిదారులు వేచి ఉండాల్సి వచ్చింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ఈ బెదిరింపు మెయిల్ ఎక్కడ నుంచి వచ్చిందనే దానిపై దర్యాప్తు చేపట్టారు. ఈమెయిల్ పంపిన వ్యక్తిని గుర్తించేందుకు సైబర్ నిపుణుల సహాయం తీసుకుంటున్నారు. గతంలో పాఠశాలలకు వచ్చిన బెదిరింపులతో దీనికి ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన రాజధానిలో భద్రతపై మరోసారి ఆందోళనలను పెంచింది. ముఖ్యంగా హైకోర్టు వంటి కీలకమైన భవనాలకు ఇలాంటి బెదిరింపులు రావడం తీవ్రమైన విషయమని నిపుణులు పేర్కొన్నారు.

# భారత్‌పై సుంకాలు విధించడం సాధారణ విషయం కాదు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ భారత్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతి సాధారణ విషయం కాదని ఆయన విమర్శించారు. ఈ చర్య కారణంగానే న్యూఢిల్లీపై 50 శాతం సుంకాలు విధించాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఇది సాధారణ నిర్ణయం కాదని, అంతర్జాతీయంగా ప్రభావం చూపే అంశమని తెలిపారు.ఓ ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, రష్యా చమురుకు భారత్ ప్రధాన వినియోగదారుగా మారిందని చెప్పారు. ఆ కారణంగానే వాషింగ్టన్ భారీ సుంకాలు విధించిందని వివరించారు. ఇది కేవలం ఆర్థిక నిర్ణయం కాదని, వ్యూహాత్మకంగా తీసుకున్న చర్య అని అన్నారు. భారత్‌తో సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉన్నా, ఈ నిర్ణయాన్ని వెనక్కి తిప్పలేదని ట్రంప్ స్పష్టం చేశారు. రష్యా మిత్రుడైన భారత్‌పై చర్యలు తీసుకోవడం ద్వారా మాస్కోకే గట్టి సందేశం వెళ్లిందని తెలిపారు. అమెరికా జాతీయ ప్రయోజనాల కోసం తాను ఎప్పుడూ వెనుకాడనని మరోసారి నొక్కిచెప్పారు.ఇంటర్వ్యూలో ట్రంప్ గతంలో తీసుకున్న చర్యలను గుర్తు చేశారు. అధ్యక్షుడిగా రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఏడు యుద్ధాలను ఆపగలిగానని అన్నారు. అందులో భారత్‌పాకిస్తాన్ యుద్ధం కూడా ఉందని చెప్పారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన సమయంలో తన జోక్యం వల్ల పెద్ద సమస్య తప్పిందని గుర్తు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలు భారత్‌లో ఆర్థిక, రాజకీయ చర్చలకు దారితీశాయి. భారత్‌అమెరికా సంబంధాలు ఎల్లప్పుడూ వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కానీ ఈ సుంకాల నిర్ణయం రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను పెంచిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత అమెరికా ఆంక్షలు విధించినా, భారత్ చమురు దిగుమతులు కొనసాగించడం వాషింగ్టన్ అసహనానికి కారణమని చెబుతున్నారు.భారత్ ఎదుర్కొనే ఆర్థిక ప్రభావం కూడా చర్చనీయాంశమైంది. 50 శాతం సుంకం అనేది దిగుమతులపై భారీ భారం అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల దేశీయ మార్కెట్‌లో ధరలు పెరిగే అవకాశముందని చెబుతున్నారు. అయితే భారత్‌కు రష్యా చమురు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# భారత్‌ను చైనా నుంచి దూరం చేయడమే మా లక్ష్యం



భారత్‌అమెరికాల మధ్య టారిఫ్ వార్ నడుస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఇండియా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ.. ఉక్రెయిన్‌తో యుద్ధానికి మద్దతిస్తోందని ఆరోపిస్తూ అమెరికా భారత్‌పై 50 శాతం సుంకాలు విధించింది.ఈక్రమంలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు కాస్త క్షీణించాయి. కానీ ట్రంప్ మాత్రం ఈ గొడవ కొన్నాళ్లే ఉంటుందని చెబుతున్నారు. భారత్‌తో తమ బంధం శాశ్వతంగా నిలుస్తుందని పదే పదే వెల్లడిస్తున్నారు.అయితే తాజాగా అమెరికా రాయబారి సెర్గియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను చైనాకు దూరం చేసి యూఎస్‌కు దగ్గర చేసుకోవడమే తమ ప్రధాన లక్ష్యం అని వెల్లడిరచారు. ప్రస్తుతం ఈయన చేసిన కామెంట్లు అంతర్జాతీయ వ్యాప్తంగా చర్చకు కారణం అయ్యాయి. ''భారత్‌తో మా బంధం చైనా కంటే చాలా బలమైనది. అలాగే సానుకూలమైనది. భారత్‌ను చైనా నుంచి దూరం చేయడం, మాకు దగ్గర చేసుకోవడమే మా ప్రధాన లక్ష్యాల్లో ఒకటి'' అని సెర్గియో గోర్ స్పష్టం చేశారు. రష్యా నుంచి భారత్ ముడి చమురు కొనుగోలుపై కూడా సెర్గియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ''భారత్ రష్యా చమురును కొనడం మానుకోవాలని అధ్యక్షుడు ట్రంప్ స్పష్టంగా చెప్పారు. బ్రిక్స్ కూటమిలో భారత్ ఎల్లప్పుడూ మాకు మద్దతుగా ఉంది. బ్రిక్స్‌లో చాలా దేశాలు యూఎస్ డాలర్‌ను పక్కన పెట్టాలని కోరుకున్నా.. భారత్ అందుకు అడ్డుకట్ట వేసింది'' అని అన్నారు. అలాగే ట్రంప్, ప్రధాని మోదీల మధ్య ఉన్న స్నేహబంధం చాలా ప్రత్యేకమైనదని తెలిపారు. మోదీ భారత్‌పై విమర్శలు గుప్పించినా.. ప్రధాని మోదీపై మాత్రం ప్రశంసల జల్లు కురిపించడానికి ఆసక్తి కనబరుస్తారని పేర్కొన్నారు. భారత్ ఒక వ్యూహాత్మక భాగస్వామి అని, దాని భౌగోళిక స్థానం, ఆర్థిక వృద్ధి, సైనిక సామర్థ్యాలు ప్రాంతీయ స్థిరత్వానికి కీలకం అని గోర్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న వాణిజ్య చర్చల్లో తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్‌ఎన్‌జీ కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. కొనసాగుతున్న వాణిజ్య చర్చలు కూడా ఆ దిశగానే కొనసాగుతున్నాయన్నారు. అమెరికా మొత్తం జనాభా కంటే కూడా భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలే ఎక్కువని.. ఈ దేశ మార్కెట్ అమెరికా అపారమైన అవకాశాలను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆ భయంతోనే సుంకాలు.. అమెరికాపై ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్



మనమంతా ఆ భగవంతుడి పిల్లలమని అందరూ గ్రహిస్తే ఎలాంటి అభద్రతా భావం ఉందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రధాన కార్యదర్శి మోహన్ భగవత్ అన్నారు. భారత్ చాలా వేగంగా అభివృద్ధి చెందడం చూసి ఓర్చుకోలేని కొందరు ఆందోళనతోనే అదనపు సుంకాలు విధించారని విమర్శించారు. శుక్రవారం నాగ్‌పూర్‌లో బ్రహ్మకుమారీల కార్యక్రమానికి మోహన్ భగవత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాణిజ్యం ఎలాంటి ఒత్తిడి లేకుండా జరగాలని గతంలో చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. అయితే, 50 శాతం అదనపు టారిఫ్‌లపై అమెరికా పేరు ప్రస్తావించకుండానే భగవత్ చురకలు అంటించారు. ''మన మధ్య శత్రుత్వం లేకపోతే ఎవరూ శత్రువులు కాదు..గతంలో పాములను చూస్తే భయపడేవాళ్లం.. కానీ, జ్ఞానం వచ్చిన తర్వాత అన్ని పాములూ విషపూరితం కాదని తెలుసుకున్నాం.. అప్పుడు ఆ పాములను అలాగే వదలిపెట్టడం మొదలుపెట్టాం.. జ్ఞానం వల్ల భయం, వివక్ష అన్నీ తొలగిపోయాయి'' అని అన్నారు. ''భారత్ అభివృద్ధి చెందితే ఏం అవుతుంది? అందుకే సుంకాలు విధిస్తారా? సప్త సముద్రాల ఆవల ఉన్న మీరు ఇలా ఎందుకు చేస్తున్నారు? కానీ, 'నేను.. నాది' అనే భావనతో భయపడుతున్నారు.. కానీ, ఈ రోజు ప్రపంచానికి పరిష్కారం అవసరం.. మీరు అసంపూర్ణ దృక్కోణంతో పరిష్కారం కనుగొనే ప్రయత్నం చేశారు అందుకే విఫలమయ్యారు'' అని పరోక్షంగా అమెరికాపై విమర్శలు గుప్పించారు. ''అంతర్జాతీయ వాణిజ్యం ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛంగా స్వచ్ఛంద సహకారంపై ఆధారపడి ఉండాలి.. అందుకే మనం స్వదేశీ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలి.. ఆత్మనిర్భర్ అంటే దిగుమతులు నిలిపివేయడం కాదు.. ప్రపంచం పరస్పర ఆధారంతో నడుస్తోంది.. కాబట్టి ఎగుమతులు.. దిగుమతులు కొనసాగుతాయి.. కానీ, వాటిలో ఎటువంటి ఒత్తిడి ఉండకూడదు'' అని పేర్కొన్నారు. భారత్‌పై తొలుత 25 శాతం సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్... రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తోందనే సాకుతో అదనంగా మరో 25 శాతం సుంకాలు కలిసి 50 శాతం విధించారు. ఈ చర్యలతో భారత్, అమెరికా వాణిజ్య సంబంధాల్లో ప్రతిష్ఠంభన ఏర్పడిరది.

# 'దేశవ్యాప్తంగా బాణసంచాపై నిషేధం'.. పండగల వేళ సుప్రీంకోర్టు

న్యూఢల్లీ: దేశంలో ఇప్పుడు పండగ సీజన్ మొదలు కానుంది. దసరా, దీపావళి వంటి దేశవ్యాప్త పండగలకు రంగం సిద్ధమైంది. అయితే ఏటా చలికాలంలో దేశవ్యాప్తంగా పలు నగరాలు కాలుష్య కోరల్లో చిక్కుకుపోయి.. తీవ్ర అవస్థలు పడుతూ ఉంటాయి. గత కొన్నేళ్లల్లో ఈ కాలుష్యం సమస్య విపరీతంగా పెరిగిపోయి.. అనేక శ్వాసకోశ వ్యాధులకు కారణం అవుతోంది. వృద్ధులు, చిన్న పిల్లలు శీతాకాలం వచ్చిందంటే చాలు.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక దేశ రాజధాని ఢల్లీలో అయితే పరిస్థితి మరింత ప్రమాదకరంగా తయారవుతోంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ఢల్లీ మొదటివరుసలో ఉండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. అదే సమయంలో ఢల్లీతోపాటు భారత్‌లోని మరిన్ని నగరాలు కూడా ఈ పొల్యూషన్ లిస్ట్‌లో ఉండటం చర్చనీయాంశంగా మారుతోంది. కాలుష్య కట్టడికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. ఆశించిన స్థాయిలో మాత్రం ప్రయోజనం కల్పించడం లేదు. ఈ నేపథ్యంలోనే శీతాకాలం వచ్చిందంటే చాలు ఢల్లీసహా దేశంలోని కాలుష్యం ఎక్కువగా ఉండే నగరాల్లో భారీగా ఆంక్షలు విధిస్తారు. ఇక మరీ ముఖ్యంగా బాణసంచా కాల్చడంపై నిషేధం విధిస్తారు. దేశ రాజధాని ఢల్లీ, ఢల్లీఎన్‌సీఆర్ ప్రాంతంలో బాణసంచా కాల్చడంపై పూర్తిగా నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. బాణసంచాపై కేవలం ఢల్లీలో మాత్రమే నిషేధం విధిస్తే సరిపోతుందా.. అని ప్రశ్నించింది. ఢల్లీలో అమలు చేసినట్లు దేశవ్యాప్తంగా బాణసంచాపై ఎందుకు నిషేధం విధించకూడదు అంటూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢల్లీఎన్‌సీఆర్‌తో పాటు దేశంలోని ఇతర నగరాల్లోనూ తీవ్ర వాయు కాలుష్యం ఉన్నప్పుడు కేవలం కొన్ని ప్రాంతాల్లోనే బాణసంచాపై నిషేధం ఎందుకు విధించాలని ఈ సందర్భంగా శుక్రవారం సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దేశంలో పండుగ సీజన్‌కు ముందు ఈ బాణసంచా అంశంపై అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఎన్‌సీఆర్‌లో నివసించే ప్రజలకు స్వచ్ఛమైన గాలి పీల్చే హక్కు ఉన్నప్పుడు.. దేశంలోని ఇతర నగరాల్లోని ప్రజలకు ఎందుకు ఉండదని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. బాణసంచాపై ఏదైనా విధానం ఉంటే అది దేశవ్యాప్తంగా ఉండాలని.. కేవలం ఢల్లీకోసం మాత్రమే ఉండకూడదని వ్యాఖ్యానించారు. గతేడాది తాను అమృత్‌సర్‌లో ఉన్నప్పుడు అక్కడ.. ఢల్లీ కంటే ఎక్కువగా కాలుష్యం ఉందని.. కాబట్టి బాణసంచాపై ఏదైనా నిషేధం విధించాలని ప్రభుత్వం భావిస్తే.. అది దేశవ్యాప్తంగా ఉండాలని సీజేఐ పేర్కొన్నారు.

# తెలంగాణలో ఐదు జిల్లాలకు అతి భారీ వర్ష సూచన

(మొదటి పేజీ తరువాయి)

అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడిరచింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, సిద్ధిపేట,రంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో వాతావరణ శాఖ ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. కుమురం భీం, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కుమురం భీం, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నాగర్‌కర్నూల్, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలను అధికారులు జారీ చేశారు.



సికింద్రాబాద్ పరిసర ప్రాంతాలలో వర్షం కురిసింది. చిలకలగూడ, సీతాఫల్‌మండి, మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, ప్యారడైజ్, బేగంపేట్ ప్రాంతాలలో వర్షం కురిసింది. దీంతో రహదారులపై వర్షపు నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు జిల్లాల్లో వాగులు పొంగిపొర్లడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. జలమయమైన ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కటాక్షపూర్ చెరువు జాతీయ రహదారిపై భారీగా అలుగు పోస్తూ ఉండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కాన్వాయ్‌కి సైతం తిప్పలు తప్పలేదు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌తో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. త్వరలోనే పరిష్కార మార్గాలు అన్వేషించి తక్షణ సహాయక చర్యలపై దృష్టి సారిస్తామని కలెక్టర్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు, మొరిపిరాల గ్రామాల మధ్యలో ప్రవహిస్తున్న బిక్కేరు వాగు ప్రవాహాన్ని ఆ జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు.

# లక్కీ భాస్కర్‌ను మించిపోయిన స్కామ్

(మొదటి పేజీ తరువాయి)

నిర్మల్ లోనూ ఇంటి దొంగే బ్యాంకుకు కన్నం వేసి 20 లక్షల రూపాయలకు పైగా స్కామ్‌కు పాల్పడ్డాడు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మరో బ్యాంకు మోసం బట్టబయలైంది. మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎస్‌బీఐ బ్యాంకు గోల్‌మాల్ ఘటన మరువక ముందే నిర్మల్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకులో నకిలీ బంగారం గోల్‌మాల్ భాగోతం బయటపడిరది. బ్యాంకు అప్రైజర్ గా పని చేస్తున్న ప్రశాంత్ చేతివాటం ప్రదర్శించి 41 ఖాతాదారుల పేరిట స్నేహితులతో నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టించాడు. దాదాపు 20 లక్షల రూపాయలు మాయం చేసినట్టు తేలింది. చెన్నూర్ ఎస్‌బీఐ బ్యాంక్ తరహాలోనే ఇక్కడ కూడా ఆడిట్ సమయంలోనే ఈ యవ్వారం బట్టబయలైంది. ఆడిట్ లో 900 గ్రాముల బంగారం నకిలీదిగా తేలింది. అధికారులు తమదైన స్టైల్ లో విచారణ జరపగా, బ్యాంకు అప్రైజర్ గా పని చేస్తున్న ప్రశాంత్ తానే ఈ మోసం చేశానని ఒప్పుకున్నాడు. నాణ్యతలేని 900 గ్రాముల బంగారాన్ని తన స్నేహితుల పేరిట తాకట్టు పెట్టించి రుణాలు పొందినట్టుగా ఒప్పుకున్నాడు. రుణం తీసుకునే డబ్బును సొంత ఖర్చులకు వాడుకున్నట్టు తేలింది. బ్యాంకు సిబ్బంది ఈ విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించినా ఆ నోట ఈ నోట నిర్మల్ ఎస్‌బీఐ వ్యవహారం బయటకు పొక్కింది. దీంతో పరువు కాపాడుకునేందుకు రాత్రికి రాత్రి 20 లక్షల రూపాయలు తీసుకొచ్చి బ్యాంకు కట్టినట్టు సమాచారం. వడ్డీ డబ్బులు త్వరలోనే చెల్లిస్తానని బ్యాంకు అధికారులకు తెలిపినట్టు తెలుస్తోంది. అయితే ఈ స్కామ్‌కు బ్యాంకు మేనేజర్, అకౌంటెంట్ సహకరించినట్టుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు ఈ ఘటనకు సంబంధించి ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలుస్తోంది.



# ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇస్తాం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

గంజాయి, డ్రగ్స్, నాటుసారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీమ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడిరచారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం



తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎక్సైజ్‌శాఖ పట్టుకున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను పట్టుకున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

గంజాయితోపాటు సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టిసారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు.



## హోండా స్కూటీ, బైక్ ధరలు తగ్గింపు..

హోండా మోటార్ సైకిల్ అండా స్కూటర్ ఇండియా (హెచ్‌ఎంఎస్‌ఐ) తమ కస్టమర్లకు అదిరే శుభవార్త అందించింది. తమ టూవీలర్స్ ధరలను తగ్గించినట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం 350 సీసీ వరకు బైకులు, స్కూటర్లపై వస్తు సేవల పన్ను జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన క్రమంలో ఈ మేరకు హోండా మోటార్ సైకిల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ క్రమంలో మన దేశంలో మధ్యతరగతి ప్రజలకు అత్యంత ఇష్టమైన స్కూటర్ హోండా యాక్టివా స్కూటీపై ఎంత మేర ధర తగ్గుతుంది? అనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం. హోండా కంపెనీ జీఎస్టీ తగ్గింపు నేపథ్యంలో బైక్, స్కూటర్ మోడల్ బట్టి గరిష్ఠంగా రూ.18,887 వరకు ధర తగ్గించినట్లు తెలిపింది. మన దేశంలో అత్యంత ఆదరణ పొందిన స్కూటర్లలో హోండా కంపెనీకి చెందిన హోండా యాక్టివా, హోండా డియో సహా షైన్, యూనికార్న్, సీబీ350 సిరీస్ మోటార్ సైకిళ్ల ధరలు తగ్గించింది. ఈ క్రమంలో హోండా మోటార్ సైకిల్, స్కూటర్ సంస్థ సేల్స్ మార్కెటింగ్ డైరెక్టర్ యోగేశ్ మాథూర్ కీలక ప్రకటన చేశారు. ‘ భారత ప్రభుత్వం ఇటీవల చేపట్టిన జీఎస్టీ సంస్కరణలను మేము స్వాగతిస్తున్నాం. ఈ వ్యూహాత్మక నిర్ణయం అనేది వ్యక్తిగత వాహనాల విక్రయాలను పెంచడమే కాదు దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. సరైన సమయంలో టూవీలర్లు, విడి భాగాలపై జీఎస్టీని తగ్గించారు. దీంతో వాహనాలు మరింత తక్కువ ధరకే లభిస్తయి. ఇది మొత్తం టూవీలర్ వ్యవస్థను బలోపేతం చేస్తుంది’ అని పేర్కొన్నారు.

## 355 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఎనిమిదో రోజు కూడా లాభాల బాట పట్టాయి. అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిణామాలతో శుక్రవారం నాటి ట్రేడిరగ్‌లో సూచీలు భారీ లాభాలను నమోదు చేశాయి. దీంతో మార్కెట్లు మూడు వారాల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ట్రేడిరగ్ ముగిసే సమయానికి బీఎస్‌ఈ సెన్సెక్స్ 355.97 పాయింట్లు పెరిగి 81,904.70 వద్ద స్థిరపడిరది. అదేవిధంగా, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 108.50 పాయింట్లు లాభపడి 25,114.0 వద్ద ముగిసింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలు ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. దీనికి తోడు, భారత్‌అమెరికా మధ్య వాణిజ్య చర్చలు సానుకూలంగా సాగుతున్నాయన్న వార్తలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను మరింత బలపరిచాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా ప్రతిపాదించిన టారిఫ్‌లను యూరోపియన్ యూనియన్ తిరస్కరించవచ్చని వస్తున్న నివేదికలు కూడా మార్కెట్‌కు కలిసొచ్చాయని విశ్లేషకులు పేర్కొన్నారు.అంతేకాకుండా, భారత ప్రభుత్వం ఆరు కొత్త తరం జలాంతర్గాముల కొనుగోలు కోసం చర్చలు ప్రారంభించడంతో రక్షణ రంగ షేర్లకు భారీగా కొనుగోళ్ల మద్దతు లభించింది. సెన్సెక్స్‌లో బీఈఎల్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ, టాటా మోటార్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్%డ%టీ, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ షేర్లు ప్రధానంగా లాభపడగా.. హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ నష్టపోయాయి. ఎఫ్‌ఎంసీజీ మినహా దాదాపు అన్ని రంగాల సూచీలు లాభాల్లోనే ముగిశాయి.మరోవైపు, డాలర్‌తో రూపాయి మారకం విలువ కూడా పుంజుకుంది. రూపాయి 0.18 శాతం బలపడి 88.27 వద్ద ముగిసింది. డాలర్ ఇండెక్స్ 98 స్థాయికి దిగువన బలహీనంగా ఉండటం, అమెరికాతో వాణిజ్య చర్చలు సానుకూలంగా సాగడం, ముడి చమురు ధరలు తగ్గడం వంటి అంశాలు రూపాయికి అండగా నిలిచాయని ఎల్‌కేపీ సెక్యూరిటీస్‌కు చెందిన జతీన్ త్రివేది తెలిపారు.




## రేషం,పౌరుషం ఉంటే...
# రాజీనామా చెయ్

- కడియం శ్రీహరిపై రాజయ్య ఘాటు వ్యాఖ్యలు
- “రూ.200 కోట్లకు అమ్ముడుపోయినవ్... నీకింకా సిగ్గులేదా?” అంటూ మండిపాటు
- ఇప్పటికీ ఏ పార్టీలో ఉన్నాడో చెప్పలేని స్థితిలో ఉన్నాడని ఆరోపణ
- “నా నోటికాడి బుక్కను లాక్కున్నవ్... ఇందిర కంచాన్ని గుంజుకున్నవ్” అంటూ విమర్శ
- వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్13( తెలంగాణ ముచ్చట్లు):

స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నేత తాటికొండ రాజయ్య మరోసారి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. లింగాలఘనపురం మండల కేంద్రంలో శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన, శ్రీహరిపై ఘాటుగా ఆరోపణలు చేశారు.

“అరేయ్ కడియం... నీకు రేషం ఉంటే, పౌరుషం ఉంటే, మగాడివైతే వెంటనే రాజీనామా చెయ్యి. ఇప్పటికీ ఏ పార్టీలో ఉన్నావో చెప్పలేవు. కార్యకర్తలు నీ మీద అసహ్యం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్‌లోకి వెళ్ళింది నీ బిడ్డ కోసం, నీ స్వప్రయోజనాల కోసం. రెండు వందల కోట్ల బేరానికి అమ్ముడుపోయినవ్” అని రాజయ్య తీవ్రంగా విరుచుకుపడ్డారు.

అంతేకాదు, “నా నోటికాడి బుక్కను లాక్కున్నవ్... ఇందిర కంచాన్ని గుంజుకున్నవ్. నిజంగా బీఆర్‌ఎస్‌లోనే ఉంటే కేసీఆర్‌ను కలువు, తెలంగాణ భవన్‌కి వెళ్లి ప్రజల సమస్యలపై మాట్లాడు. కానీ ఉదయం ఒకలా, సాయంత్రం మరోలా మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తావ్. నీకు నైతిక విలువలు ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి” అని హెచ్చరించారు. రాజయ్య స్పష్టంగా చెప్పారు...“స్పీకర్ కడియం శ్రీహరిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. లేకపోతే స్పీకర్నే కోర్టు ముందు లాగుతాం” అని రాజయ్య హెచ్చరించారు.

## జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ఇళ్ల డిమాండ్‌కు ఊతం


వివిధ రకాల ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లను తగ్గించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ద్వారా వినియోగదారుల కొనుగోలు శక్తి పెరుగుతుందని, పండుగ సీజన్‌లో నివాస ఇళ్లకు డిమాండ్ పెరుగుతుందని ప్రముఖ రియల్టర్ల సంస్థ క్రెడాయ్ తెలిపింది. ముఖ్యంగా జీఎస్టీ పన్ను రేట్లను తగ్గించడం వల్ల నిర్మాణ రంగంలో కీలకమైన పరికరాలు, ఇళ్ల నిర్మాణంలో వాడే సామగ్రి ఖర్చు తగ్గుతుంది. పండుగ సీజన్ సమయంలో తీసుకున్న ఈ నిర్ణయంతో సెంటిమెంట్ మరింత ఊపందుకునే అవకాశం ఉందని క్రెడాయ్ ఛైర్మన్ బొమన్ ఇరానీ అన్నారు. ఈ ఏడాది యూనియన్ బడ్జెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు తోడు, ఆర్‌బీఐ




వడ్డీ రేట్లను తగ్గించడం, తాజా జీఎస్టీ శ్లాబుల తగ్గింపు వంటి వరుస పాజిటివ్ పరిణామాలు నివాస ఇళ్ల విభాగంలో గిరాకీకి దోహదపడుతుంది. ఈ ఏడాది ప్రథమార్ధంలో ఇళ్ల విక్రయాలు పెరిగినప్పటికీ, ఎక్కువ సంఖ్యలో అమ్మకాలు జరగలేదు. ప్రభుత్వ తాజా నిర్ణయాలు ఇందుకు మద్దతిస్తాయని, డిమాండ్ పెరిగి ఎక్కువ ఇళ్లను విక్రయించే అవకాశం ఏర్పడుతుందని క్రెడాయ్ అధ్యక్షుడు శేఖర్ పటేల్ అభిప్రాయపడ్డారు. సింగపూర్ వేదికగా జరిగిన వార్షిక సదస్సు సందర్భంగా మరోసారి క్రెడాయ్ కీలక ప్రతిపాదనను వ్యక్తం చేసింది. ఇప్పుడున్న మార్కెట్‌ను పరిగణలోకి తీసుకుని నివాస ఇళ్ల నిర్వచనంలో ప్రభుత్వం మార్పులు చేయాలని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న సరసమైన ఇళ్ల పరిమితి రూ. 45 లక్షలను పెంచాలని కోరింది. ఎందుకంటే, సరసమైన ఇళ్లపై ప్రస్తుతం 1 శాతం జీఎస్టీ ఉంది. ఆపైన ఇళ్లకు 5 శాతం జీఎస్టీ వర్తిస్తోంది. పరిమితి పెంచడం వల్ల ఎక్కువమంది ఇళ్లను కొనుగోలు చేసే వీలుంటుందని క్రెడాయ్ వెల్లడిరచింది.

## పెద్ద కంపెనీలకు ఐపీఓ నిబంధనలను సడలించిన సెబీ

స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ బోర్డు శుక్రవారం పలు కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. ఐపీఓ నిబంధనలు, విదేశీ పెట్టుబడిదారులకు సరళీకృత ప్రవేశం, పబ్లిక్ ఇష్యూలలో యాంకర్ పెట్టుబడిదారుల కోసం కొత్త ఫ్రేమ్‌వర్క్ వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. సెబీ చీఫ్ తుహిన్ కాంత పాండే అధ్యక్షతన జరిగిన మూడవ బోర్డు సమావేశంలో.. పెద్ద కంపెనీలకు కనీస ఐపీఓ అవసరాలను సడలించడం, కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనలను తీర్చడానికి అవి గడువును పొడిగించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. నిబంధనల సరళీకృతం కావడం మూలంగా భారత్ పెట్టుబడుల గమ్యస్థానంగా ఇన్వెస్టర్లను ఆకర్షిస్తుందని సెబీ భావిస్తోంది. ఇదే సమయంలో గ్లోబల్ ఫండ్ల కోసం ఐపీఓలపై ఆసక్తి పెరిగేందుకు, కంపెనీల తొలి పబ్లిక్ ఆఫర్ సమయంలో యాంకర్ ఇన్వెస్టర్ల కోసం వాటాలను కేటాయించే ఫ్రేమ్‌వర్క్‌ను పునరుద్ధరించింది. అలాగే, కార్యకలాపాల పర్యవేక్షణను బలోపేతం చేసేందుకు ఇద్దరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల నియామకాన్ని తప్పనిసరి చేయడం ద్వారా స్టాక్ ఎక్స్ఛేంజీలు, మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల నిర్వహణ ఫ్రేమ్‌వర్క్‌ను సరిదిద్దాలని పేర్కొంది.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# పచ్చి మిర్చి తింటే ఇన్ని లాభాలా..?

పచ్చి మిరపకాయలలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. బరువు తగ్గడం నుండి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వరకు పచ్చి మిరపకాయలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిరపకాయలు ప్రపంచంలో ఎక్కువగా ఉపయోగించే సుగంధ ద్రవ్యాలలో ఒకటి. పచ్చి మిరపకాయలు ఆహారాన్ని కారంగా, రుచికరంగా చేస్తాయి. ఇది మాత్రమే కాదు, ఈ మిరపకాయలను రోజూ తినడం వల్ల మన ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పచ్చి మిరపకాయలలో విటమిన్-సి, ఎ, ఐరన్ ఉంటాయి. మిరపకాయలో శరీరానికి అవసరమైన భాస్వరం, రాగి వంటి అంశాలు కూడా ఉంటాయి. పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది. క్యాప్సైసిన్ మూలకం మిరపకాయలకు కారంగా కూడా ఉంటుంది. దీనితో పాటు, పచ్చి మిరపకాయలు తినడం జీర్ణక్రియ, కంటి చూపు, రోగనిరోధక శక్తికి ఉపయోగపడుతుంది. పచ్చిమిర్చి చర్మానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. మొటిమలు, మచ్చలను తగ్గిస్తుంది. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని తాజాగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇందులో యాంటీ-ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్ సెల్ డ్యామేజ్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఇది అకాల వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. పచ్చిమిర్చి తినడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది కేలరీలను త్వరగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది. కేలరీలను బర్న్ చేయడం బరువు తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. పచ్చిమిర్చి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది . ఇది గుండె, ధమనులను ఆక్సీకరణ నష్టం నుండి రక్షిస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పచ్చిమిర్చి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. దీన్ని తినడం వల్ల గ్యాస్ట్రిక్ రసాలు త్వరగా విడుదలవుతాయి. ఇది ఆహారం త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. పోషకాలను సులభంగా గ్రహించడంలో కూడా సహాయపడుతుంది. పచ్చిమిర్చి తినడం వల్ల ముక్కు మూసుకుపోవడం తగ్గుతుంది. జలుబు లేదా అలెర్జీ వల్ల ముక్కు మూసుకుపోవడం వల్ల పచ్చిమిర్చి చాలా సహాయపడుతుంది.

# సరైన నిద్రలేకుంటే ఏమవుతుంది? లండన్ పరిశోధనలో షాకింగ్ నిజాలు



నిద్రలేమి ప్రభావం మెదడు పనితీరుపై కూడా ఉంటుందని పరిశోధకులంటున్నారు. ప్రతిరోజూ మెదడులో కొన్ని వ్యర్ధ కణాలు పెరుగుతాయని, నిద్రపోయినప్పుడు అవి తొలగిపోతాయని ప్రొఫెసర్ షేన్ ఓమారా పేర్కొన్నారు. ఈ రోజుల్లో చాలా మందిలో నిద్ర కరువైపోయింది. రకకాల సమస్యల కారణంగా నిద్రలేమి సమస్యతు కొట్టుమిట్టాడుతున్నారు. శరవేగంగా దూసుకెళుతున్న నేటి తరంలో నిద్రపై శ్రద్ధ తగ్గుతోంది. రాత్రిపూట తక్కువ నిద్ర పోవడంతో దాని ప్రభావం ఉద్యోగంపై, చదువులపై తీవ్రంగా ఉంటోంది. జీవగడియారం సరిగా నడవడానికి నిద్ర ఎంత ముఖ్యమో తెలుసా? శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంలో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే కనీసం 8 గంటలు నిద్ర అవసరమని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచస్థాయి ఆరోగ్య సంస్థలు కూడా 8 గంటలు నిద్రపోవాలని సూచిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అన్ని వయస్సుల వారికి వివిధ రకాల వ్యాధులు ఎలా వస్తాయో చూస్తే.. ఎక్కువ నిద్ర, తక్కువ నిద్ర రెండూ ఆరోగ్యానికి మంచివి కావని పలు అధ్యయనాల్లో తేలింది. 6 గంటలకంటే తక్కువగా నిద్రపోవడాన్ని తక్కువ నిద్ర అంటారు. పది గంటల కన్నా ఎక్కువ నిద్రపోవడాన్ని ఎక్కువ నిద్ర అంటారు. ఈ రెండూ ఆరోగ్యానికి మంచివి కావని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అప్పుడే పుట్టిన పిల్లలు 18 గంటలు నిద్ర పోవాలని, చిన్న పిల్లలు 11 గంటలు నిద్రపోవాలని, టీనేజిలో ఉండే వారు 10 గంటలు నిద్రపోవాలని నిపుణులు సూచిస్తున్నారు. నిద్రలేమికి కారణం అనారోగ్యమని చెప్పడం కష్టమని, కానీ నిద్రలేమి, అనారోగ్యం ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయని లండన్‌లో ట్రినిటీ కాలేజ్ ప్రొఫెసర్ షేన్ ఓమారా తెలిపారు. లండన్‌లో నిర్వహించిన పరిశోధనలలో పలు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిద్రలేమి సమస్య శరీరంపై అనేక రకాలుగా ప్రభావం చూపుతుంది. నిద్రలేమిపై అనేక పరిశోధనలు చేశారు పరిశోధకులు. ఇటీవల నిద్రలేమికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన 153 అధ్యయనాల్లో 50 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. ఇందులో చాలా మంది నిద్రలేమితో మధుమేహం, రక్తపోటు, గుండెజబ్బు, గుండె సంబంధిత వ్యాధులు, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చాయని గుర్తించారు పరిశోధకులు. యుక్త వయసులో వరుసగా కొన్ని రాత్రులు నిద్రలేకుండా ఉంటే కూడా అది మధుమేహానికి దారి తీస్తుందని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. నిద్రలేమితో రక్తంలో గ్లూకోస్ స్థాయిని నియంత్రించే సామర్థ్యం కూడా దెబ్బ తింటుందని, నిద్రలేమి రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుందని, అంతేకాకుండా తొందరగా ఇన్ఫెక్షన్లు సోకే అవకాశముటుందని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఏడు గంటల కన్నా ఎక్కువ నిద్ర పోయేవారికన్నా, తక్కువ నిద్రపోయేవారికి జలుబు త్వరగా వస్తుందని ఓ అధ్యయనంలో తేలింది. నిద్రలేమి ప్రభావం మెదడు పనితీరుపై కూడా ఉంటుందని పరిశోధకులంటున్నారు. ప్రతిరోజూ మెదడులో కొన్ని వ్యర్ధ కణాలు పెరుగుతాయని, నిద్రపోయినప్పుడు అవి తొలగిపోతాయని ప్రొఫెసర్ షేన్ ఓమారా పేర్కొన్నారు. అందుకే సరిపడ నిద్రలేకపోతే ఆ వ్యర్ధ కణాలు మెదడులో పేరుకుపోతాయని, ఆ పరిస్థితి అలానే కొనసాగితే మెదడు పనితీరుపై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు.

# మద్యం తాగేవారిని దోమలు ఎక్కువగా కుడతాయట !



దోమల వల్ల అందరూ ఇబ్బంది పడుతుంటారు. కానీ, కొంతమందిని ఈ దోమలు ఎక్కువగా కుడుతుంటాయి. ఇలా ఎందుకు జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? దీని గురించి ఒక ఆసక్తికరమైన సమాచారం వెలుగులోకి వచ్చింది. శాస్త్రవేత్తలు ఇటీవల ఒక అధ్యయనాన్ని నిర్వహించారు. అందులో చాలా ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిశోధన దోమ కాటుకు, బీర్ వినియోగానికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని వెల్లడిరచింది. ఇది చాలా మందిని ఆశ్చర్యపరిచింది. దోమలు కొంతమంది వ్యక్తులను ఎందుకు ఎక్కువగా కుడుతుంటాయి. వాళ్ల రక్తం అంటే వాటికి ఎందుకంత ఇష్టమో అర్థం చేసుకోవడానికి శాస్త్రవేత్తలు సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు. దీనిని మరింత అన్వేషించడానికి, ఈ బృందం నెదర్లాండ్స్‌లోని ఒక ప్రధాన సంగీత ఉత్సవం అయిన లోలాండ్స్‌లో వేలాది దోమలు, 500 మంది మనుషులతో ఒక ప్రయోగాన్ని నిర్వహించింది. పరిశోధకులు ఉత్సవ స్థలంలో ఒక తాత్కాలిక ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. అక్కడ స్వచ్ఛంద సేవకులు వారి ఆహారం, పరిశుభ్రత, ప్రవర్తన గురించి ప్రశ్నలకు సమాధానం ఇవ్వమని అడిగారు. అప్పుడు పాల్గొనేవారిని దోమలు ఉన్న ప్రత్యేక పెట్టెలో చేతులు పెట్టమని కోరారు.. ఆ పెట్టెలో చిన్న రంధ్రాలు ఉన్నాయి. కీటకాలు వాస్తవానికి కుట్టకుండానే మనిషి వాసనను పసిగట్టడానికి వీలు కల్పిస్తాయి. కెమెరాలను ఉపయోగించి ప్రతి చేతిపై ఎన్ని దోమలు వాలాయి, అవి ఎంతసేపు ఉండిపోయాయో బృందం రికార్డ్ చేసింది. ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. బీరు తాగిన వ్యక్తులు దోమలకు 1.35 రెట్లు ఎక్కువ ఆకర్షణీయంగా ఉన్నట్లు కనుగొనబడిరది. మునుపటి రాత్రి ఎవరితోనైనా మంచం పంచుకున్న, తక్కువ లేదా సన్‌స్క్రీన్ ఉపయోగించని లేదా క్రమం తప్పకుండా స్నానం చేయని వ్యక్తుల పట్ల దోమలు ఎక్కువగా ఆకర్షితులవుతాయని కూడా అధ్యయనం చూపించింది. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, దోమలు నేరుగా ఆల్కహాల్ వైపు ఆకర్షించబడవు, కానీ బీరు తాగడం వల్ల శరీర దుర్వాసనలో వచ్చే మార్పుల ద్వారా ఆకర్షించబడతాయి. బీరు తాగేవారు తరచుగా భిన్నంగా ప్రవర్తిస్తారని, ఎక్కువగా నృత్యం చేస్తారని, ఎక్కువగా చెమటలు పడతారని, ఇది వారి శరీర సువాసనను మారుస్తుందని ఫెలిక్స్ హోల్ వివరించారు. ఈ వాసన మార్పు దోమలకు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఇంకా విశేషమేమిటంటే, దోమలు 350 అడుగుల (100 మీటర్లకు పైగా) దూరం నుండి కూడా మానవ సువాసనను గుర్తించగలవని అధ్యయనం కనుగొంది. కాబట్టి, ఎవరైనా మద్యం సేవించి ఉంటే మరియు వారి శరీర దుర్వాసన మారితే, వారు చాలా దూరం నుండి దోమలను ఆకర్షించవచ్చు. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం.. దోమలు నేరుగా ఆల్కహాల్ వైపు ఆకర్షించబడవు. కానీ, బీరు తాగడం వల్ల శరీర దుర్వాసనలో వచ్చే మార్పుల ద్వారా ఆకర్షించబడతాయి. బీరు తాగేవారు తరచుగా భిన్నంగా ప్రవర్తిస్తారని, ఎక్కువగా డ్యాన్స్ చేస్తారని, ఎక్కువగా చెమటలు పడతారని, ఇది వారి శరీర సువాసనను మారుస్తుందని ఫెలిక్స్ హోల్ వివరించారు. ఈ వాసన మార్పు దోమలకు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఇంకా విశేషమేమిటంటే, దోమలు 350 అడుగుల (100 మీటర్లకు పైగా) దూరం నుండి కూడా మనిషి సువాసనను గుర్తించగలవని అధ్యయనం కనుగొంది. కాబట్టి, ఎవరైనా మద్యం సేవించి ఉంటే, వారి శరీర దుర్వాసన మారితే వారు చాలా దూరం నుండి దోమలను ఆకర్షిస్తారని పరిశోధకులు వివరించారు.

# కాళ్లలో ఇలా ఉంటే గుండెపోటు ముప్పు ఉన్నట్టే..!

గుండె పోటు వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, వాటిని బట్టి ముందుగానే అప్రమత్తం అవ్వాలని చెబుతున్నారు. ఇలాంటి విషయాల్లో నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కాళ్లల్లో కనిపించే కొన్ని సింప్టమ్స్ గుండెపోటు ముప్పును గుర్తు చేస్తాయని చెబుతున్నారు. గుండె, మెదడులోని ధమనులు మూసుకుపోవడం వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది. ఇది ఇటీవలి కాలంలో అందరికీ తెలిసిన అంశం. కానీ, కాళ్ళతో సహా శరీరంలోని ఇతర భాగాల ధమనులలో మూసుకుపోవడం వల్ల కూడా గుండె జబ్బులు వస్తాయి. ముఖ్యంగా కాళ్ళ ధమనులలో మూసుకుపోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గుండె పోటు వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని, వాటిని బట్టి ముందుగానే అప్రమత్తం అవ్వాలని చెబుతున్నారు. ఇలాంటి విషయాల్లో నిర్లక్ష్యం చేస్తే తీవ్రమైన ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కాళ్లల్లో కనిపించే కొన్ని సింప్టమ్స్ గుండెపోటు ముప్పును గుర్తు చేస్తాయని చెబుతున్నారు. గుండెపోటును ముందుగా హెచ్చరించే సంకేతాలు.. మొట్ట మొదటిది కాళ్ల వాపులు. ఎక్కువ సేపు కూర్చుని ఉన్నా, నిలబడినా శరీరంలో ఉన్న నీరంతా పాదాలకు చేరుకుంటుంది. ఫలితంగా అక్కడ వాపులు ఎక్కువగా కనబడేందుకు అవకాశం ఉంటుంది. ఎప్పుడైతే గుండె సరైన విధంగా పని చేయదో అప్పుడు పంపింగ్ సరిగ్గా జరగదు. ఫలితంగా శరీరంలో ఉన్న ఫ్లూయిడ్ అంతా చర్మం కిందకు వచ్చి చేరుకుంటుంది. ఇదే క్రమంగా వాపులకు దారి తీస్తుంది. రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోతే గుండెతో పాటు కాళ్లలో కూడా అడ్డంకులు వస్తాయి. దీనిని పరిధీయ ధమని వ్యాధి అంటారు. నిర్లక్ష్యం చేస్తే గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదం ఉంటుంది. నడిచేటప్పుడు కాళ్ల కండరాల్లో నొప్పి వస్తుంది. విశ్రాంతి తీసుకుంటే ఆ నొప్పి తగ్గుతుంది. కాళ్లలో తిమ్మిరి లేదా జలదరింపు అనుభవం కలుగుతుంది. పాదాల రంగు మారి చల్లగా అనిపిస్తాయి. గాయాలు, గీతలు త్వరగా నయం కావు. కాళ్లపై జుట్టు రాలిపోతుంది. చర్మం పొడిగా మెరుస్తూ కనిపిస్తుంది. గోర్లు నెమ్మదిగా పెరిగి, పెళుసుగా మారతాయి. ఈ లక్షణాలు గమనిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం అవసరం. ఈ రకమైన నొప్పి సాధారణంగా దూడలు, తొడలు, తుంటితో సహా శరీరం దిగువ భాగంలో సంభవిస్తుంది. ఈ నొప్పి నడుస్తున్నప్పుడు, మెట్లు ఎక్కేటప్పుడు, వ్యాయామం చేస్తున్నప్పుడు సంభవిస్తుంది. ఇది విశ్రాంతి తీసుకున్నప్పుడు తగ్గుతుంది.





# బీరకాయ తినమంటే బోర్ అనుకుంటున్నారా..?

ఆకుకూరలతో పాటు కూరగాయలు ఎల్లప్పుడూ మనకు ప్రయోజనకరంగా పనిచేస్తాయి. అందుకే నిపుణులు సమతుల్య, పోషకమైన ఆహారం తినమని ప్రజలకు సలహా ఇస్తున్నారు. మన ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన కూరగాయలు చాలా ఉన్నాయి. వాటిలో బీరకాయ ఒకటి. ఇది ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, సెలీనియం అధికంగా ఉండే తక్కువ కేలరీల కూరగాయ. ఇది ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను అందిస్తుంది. బీరకాయలో కొవ్వు, కొలెస్ట్రాల్ , కేలరీలు తక్కువ మోతాదులో ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి బీరకాయ ఎంతో మేలు చేస్తుంది. బీరకాయలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి బాగా ఉపకరిస్తుంది. శరీరానికి కావాల్సిన విటమిన్లు, మినరల్స్ ఎన్నో బీరకాయల్లో సమృద్ధిగా ఉంటాయి. బీరకాయను తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల మలబద్ధకాన్ని నివారిస్తుంది. సెల్యులోజ్ మలబద్ధకాన్ని నివారించటంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్ సి, జింక్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, థియామిన్ వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి బీరకాయలు ఎంతో ఉపయోగపడతాయి. ఇన్సులిన్ ఉత్పత్తికి సహాయకారిగా పనిచేయటం వల్ల షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుంది. తద్వారా అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. కంటి ఆరోగ్యాన్ని రక్షించే బీటా కెరోటిన్ బీరకాయలో సమృద్ధిగా లభిస్తుంది. ఆకలి నియంత్రణలో ఉంచుతుంది. కామెర్ల సమస్యకు బీరకాయను ఆహారంగా తీసుకోవటం వల్ల మేలు కలుగుతుంది. బీరకాయల్లో శరీరానికి కావల్సిన పెప్టైడ్స్, ఆల్కలాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇది లివర్‌ను శుభ్ర పరుస్తాయి. ఇందులో ఉండే ఐరన్ రక్తహీనత సమస్యను నివారిస్తుంది. బీరకాయ తినటం వల్ల శరీరంలో అమ్లత్వాన్ని తగ్గించి.. వేడిని తొలగిస్తుంది. మూత్రవిసర్జన సాఫీగా సాగేలా చేస్తుంది. అల్సర్ల సమస్య ఉన్నవారు బీరకాయను ఆహారంలో భాగం చేసుకోవటం వల్ల సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. చర్మ సౌందర్యాన్ని మెరుగుపరచటంలోనూ బీరకాయ బెస్ట్ మెడిసిన్‌లా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in